


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 228, పేజీలు - 08

సోమవారం, ఫిబ్రవరి 2, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## 2026-27 ఆర్థిక సంవత్సరానికి

# రూ.53.5 లక్షల కోట్ల బడ్జెట్

- మూలధన వ్యయాన్ని రూ.12.2 లక్షల కోట్లకు పెంచిన కేంద్ర ప్రభుత్వం
- బయోఫార్మా, ఎంఎస్ఎంఈ రంగాలకు చెరో రూ.10,000 కోట్ల నిధులు
- వ్యక్తిగత అవసరాల దిగుమతులపై కస్టమ్స్ సుంకం 10 శాతానికి తగ్గింపు
- ఏప్రిల్ 2026 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. యువశక్తిని చోదకశక్తిగా చేసుకుని, పేదలు, అణగారిన వర్గాల ప్రగతి లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆమె తెలిపారు. మొత్తం రూ.53.5 లక్షల కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌లో స్థిరమైన ఆర్థిక వృద్ధి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' దార్శనికతతో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం అనే మూడు ప్రధాన కర్తవ్యాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

### ప్రధాన కేటాయింపులు, ఆర్థిక అంచనాలు

2026-27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.53.5 లక్షల కోట్లుగా అంచనా వేయగా, మొత్తం రాబడులు (అప్పులు మినహా) రూ.36.5 లక్షల కోట్లుగా ఉంటాయని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కేంద్ర నికర పన్ను రాబడులు రూ.28.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతానికి పరిమితం చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 సవరించిన అంచనాల్లో ద్రవ్యలోటు 4.4 శాతంగా ఉంది. స్థూల మార్కెట్ రుణాలు రూ.17.2 లక్షల కోట్లుగా ఉంటాయని తెలిపారు.

### మౌలిక సదుపాయాలకు భారీ కేటాయింపులు

దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేసింది. ప్రభుత్వ మూలధన వ్యయాన్ని (పబ్లిక్ క్యాపెక్స్) గత ఏడాది రూ.11.2 లక్షల కోట్ల నుంచి ఈసారి రూ.12.2 లక్షల కోట్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ భారీ నిధులతో దేశవ్యాప్తంగా పలు కీలక ప్రాజెక్టులకు ఊతం లభించనుంది. ఇందులో భాగంగా పర్యావరణ అనుకూల ప్రయాణ వ్యవస్థలను ప్రోత్సహించేందుకు ఏడు హై-స్పీడ్ రైల్ కారిడార్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వీటిలో ముంబై-పుణె, పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు కారిడార్లు ఉన్నాయి. దీంతో పాటు తూర్పున దంకుని నుంచి పశ్చిమాన సూరత్ వరకు కొత్త ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. రాబోయే ఐదేళ్లలో 20 కొత్త జాతీయ జలమార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు.

### మంత్రిత్వ శాఖల వారీగా కేటాయింపుల వివరాలు

1. ఆర్థిక మంత్రిత్వ శాఖ : ఈ బడ్జెట్‌లో అత్యధిక కేటాయింపులు పొందింది ఆర్థిక శాఖే. ఈ శాఖకు మొత్తం రూ. 19.72 లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ. 17.22 లక్షల కోట్లు కాగా, మూలధన వ్యయం రూ. 2.50 లక్షల కోట్లుగా ఉంది. ఈ నిధులు ప్రధానంగా వడ్డీ చెల్లింపులు, వివిధ సబ్సిడీలు, రాష్ట్రాలకు బదిలీ చేయాల్సిన నిధుల కోసం వినియోగిస్తారు. ఈ బడ్జెట్‌లో ద్రవ్యలోటును జీడీపీలో 4.3%గా లక్ష్యంగా నిర్దేశించారు.
2. రక్షణ మంత్రిత్వ శాఖ : కేటాయింపుల్లో రక్షణ శాఖ రెండో స్థానంలో నిలిచింది. ఈ శాఖకు రూ. 7.85 లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ. 5.54 లక్షల కోట్లు, మూలధన వ్యయం రూ. 2.31 లక్షల కోట్లు. సైనిక ఆధునీకరణ, ఆపరేషనల్ సంసిద్ధత, మాజీ సైనికుల పెన్షన్లు, కొత్త విమానాలు, నౌకాదళ ప్లాట్‌ఫామ్‌లు, అన్‌మ్యాన్డ్ సిస్టమ్స్ కొనుగోలుకు ఈ నిధులను వెచ్చిస్తారు. ముఖ్యంగా 'ఆత్మనిర్భర్ భారత్' కింద దేశీయ రక్షణ ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యం ఇచ్చారు.

2లో..

## భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్,

# చరిత్రాత్మకం

### - బడ్జెట్ పై ప్రధాని వ్యాఖ్యలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను ప్రధాని మోదీ ప్రశంసించారు. 202-27 వార్షిక బడ్జెట్ ను ఆర్థిక మంత్రి పార్లమెంట్ లో ప్రవేశ పెట్టారు. రూ.53.47 లక్షల కోట్ల పరిమాణంతో ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ వికసిత్ భారత్లో భాగంగా యువత ఆకాంక్షలకు అద్దం పట్టేలా తీసుకొచ్చినట్లు చెప్పుకొచ్చారు. పేదలు, బలహీన వర్గాలు, దళితులు, ఆదివాసీల కోసం కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కాగా, ఈ బడ్జెట పైన ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేసారు. కేంద్ర బడ్జెట్ పైన స్పందించిన ప్రధాని మోదీ 2047 విజన్ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని ప్రశంసించారు. భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్‌గా నిలుస్తుందని చెప్పారు. త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. చరిత్రాత్మక బడ్జెట్ ప్రవేశపెట్టామని చెప్పారు. అటు బడ్జెట్ ప్రతిపాదనలు, కేటాయింపుల పైన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే విమర్శలు చేసారు. ఇటు బీజేపీ తో పాటుగా ఎన్డీఏ పక్షాల నేతలు బడ్జెట్ ను అభినందిస్తున్నారు.

కాగా, ప్రధాని మోదీ ఈ బడ్జెట్ ద్వారా తమ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు వెళు‌న్నట్లు వివరించారు.

బడ్జెట్‌లో ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు చేశామన్నారు. కేంద్ర బడ్జెట్ ద్రవ్యలోటును నియంత్రణ కు సహకరిస్తుందని చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో మరింత ఊతమిచ్చామని ప్రధాని వివరించారు.

**- విజన్ 2047 లక్ష్యంగా**

2లో..

## పనిచేసే వారికి పట్టం..

# మారకుంటే నమస్కారం

### - కుప్పం నుంచి చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్

- కుప్పంలో కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం
- కుప్పం మోడల్‌నే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- ఒకే సీజన్‌లో కుప్పానికి హంద్రీ-నీవా జలాలు తెచ్చామని వెల్లడి
- రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపించామని వ్యాఖ్య



అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన సొంత నియోజకవర్గం కుప్పంపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. కుప్పంలో ఆదివారం నాడు నియోజకవర్గ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను వెతుక్కుని వచ్చి గౌరవిస్తానని భరోసా ఇస్తూనే, పనితీరు మార్చుకోని నేతలకు గట్టి హెచ్చరికలు పంపారు. ఇదే సమావేశంలో, నాడు నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మూడేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో..

### అంబటి, జోగి రమేశ్ ఇళ్లపై

## దాడి వెనుక చంద్రబాబు

### - జగన్ సంచలన ఆరోపణలు



అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వైసీపీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై జరిగిన దాడుల వెనుక చంద్రబాబు హస్తం ఉందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో అరాచక, ఆటవిక పాలన సాగుతోందని, ఇది 'జంగిల్ రాజ్' కు ని

2లో..

## 5 గంటల పాటు కేసీఆర్ విచారణ

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ముగిసిన కేసీఆర్ విచారణ
- కేసీఆర్ వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో రికార్డ్ చేసిన అధికారులు
- నిందితుల వాంగ్మూలాల ఆధారంగా సాగిన దర్యాప్తు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై జరిగిన సిట్ విచారణ ఎట్టకేలకు ముగిసింది. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ప్రారంభమైన ఈ ప్రక్రియ సుమారు నాలుగు గంటల 50 నిమిషాల పాటు ఏకధాటిగా సాగింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు సేకరించిన కీలక ఆధారాలు, పట్టుబడిన అధికారుల వాంగ్మూలాలను కేసీఆర్ ముందు ఉంచి అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యంగా ఈ ట్యాపింగ్ వ్యవహారం వెనుక ఉన్న అసలు సూత్రధారి మీరేనా.? అన్న కోణంలో అధికారులు ఆయన్ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ విచారణలో



మాధాపూర్ డీసీపీ రీతిరాజ్, ఐపీఎస్ అధికారులు విజయ్ కుమార్, నారాయణరెడ్డితో పాటు

2లో..

### కేంద్ర బడ్జెట్‌లో

## తెలంగాణకు మొండి చేయి

### - ఎంపీలంతా కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్న భట్టి విక్రమార్క



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్ర బడ్జెట్ 2026-27పై తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పందించారు. బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణకు మొండి చేయి చూపించిందని విమర్శించారు. భట్టి విక్రమార్క ఆదివారం రోజున ప్రజాభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలను

2లో..

## ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఒక వరం

### - ఇది ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్ అన్న సీఎం చంద్రబాబు

అమరావతి (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. కుప్పంలో ఆయన కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ,

2లో..






## ఆదివాసి బిడ్డను.. పారిపోయే రకాన్ని కాదు

### - మేడారం జాతర దుష్ప్రచారంపై మంత్రి సీతక్క

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర సందర్భంగా తనపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తశుద్ధితో ఆదివాసీల అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం పరితపించే ఆదివాసి బిడ్డను తాను అని పేర్కొన్నారు. తాను పారిపోయే రకం కాదని, భక్తులు, ప్రజల కోసం పంతం నెగ్గించుకునే రకమని స్పష్టం చేశారు. ఆదివాసి అస్తిత్వం, తల్లుల పట్ల అచంచల భక్తి తన జీవన విధానమని,

2లో..

### కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి

## ప్రభుత్వం అండ

- రూ.కోటి ఆర్థిక సాయం
- సౌమ్య సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం, రిటైర్మెంట్ వరకు కుటుంబానికి జీతం
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు ఇచ్చే ప్రతిపాదన పరిశీలనలో ఉందని వెల్లడి

2లో..




### కేంద్ర బడ్జెట్‌పై

# విపక్షాల ఫైర్

### - వాస్తవాలను విస్మరించారన్న రాహుల్

- నిరుద్యోగం, రైతుల కష్టాలను ప్రభుత్వం విస్మరించిందని రాహుల్ ఆరోపణ
- స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమన్న అఖిలేశ్ యాదవ్
- ఇది కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని విమర్శ
- మధ్యతరగతి, రైతులు, కార్మికులకు తీవ్ర నిరాశే మిగిలిందని వ్యాఖ్య

2లో..



## 2026-27 ఆర్థిక సంవత్సరానికి

# రూ.53.5 లక్షల కోట్ల బడ్జెట్

3. రహదారులు, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ : మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఈ శాఖకు రూ. 3.10 లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో ఎక్కువ భాగం మూలధన వ్యయమే కావడం గమనార్హం. దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణం, లాజిస్టిక్స్ వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి సారించారు.
4. రైల్వే మంత్రిత్వ శాఖ : భారతీయ రైల్వేల అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో రూ. 2.81 లక్షల కోట్లు కేటాయించారు. రైల్వే నెట్‌వర్క్ విస్తరణ, స్టేషన్ల పునరాభివృద్ధి, ప్రయాణికుల భద్రత, సౌకర్యాల మెరుగుదలకు ఈ నిధులను ఉపయోగిస్తారు.
5. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ : దేశ అంతర్గత భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ హోం శాఖకు రూ. 2.55 లక్షల కోట్లు కేటాయించారు. సరిహద్దుల నిర్వహణ, పోలీసు బలగాల ఆధునీకరణ, సైబర్ భద్రత వంటి కీలక అంశాలకు ఈ నిధులను ఖర్చు చేస్తారు.
6. వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ : ఈ శాఖకు రూ. 2.39 లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో అధిక మొత్తం ఆహార సబ్సిడీలు, ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వహణ కోసం వినియోగిస్తారు.
7. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రూ. 1.97 లక్షల కోట్లు కేటాయించారు. గ్రామీణ గృహ నిర్మాణ పథకాలు, ఉపాధి హామీ, ఇతర జీవనోపాధి పథకాల అమలుకు ఈ నిధులు తోడ్పడతాయి.
8. రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ : రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఎరువుల సబ్సిడీల కోసం ఈ శాఖకు రూ. 1.77 లక్షల కోట్లు కేటాయించారు.
9. వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ : రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంతో ఈ శాఖకు రూ. 1.40 లక్షల కోట్లు కేటాయించారు. అగ్రి-టెక్, 'భారత్-విస్తార్' వంటి కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగంలో సాంకేతికతను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టారు.
10. విద్యా మంత్రిత్వ శాఖ : పాఠశాల విద్య, ఉన్నత విద్య, పరిశోధనల కోసం విద్యాశాఖకు రూ. 1.39 లక్షల కోట్లు కేటాయించారు.
11. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ : ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్య శాఖకు రూ. 1.07 లక్షల కోట్లు కేటాయించారు. దేశంలో హెల్త్‌కేర్ వ్యవస్థలను బలోపేతం చేయడానికి ఈ నిధులు ఉపయోగపడతాయి.
12. జల్ శక్తి మంత్రిత్వ శాఖ : తాగునీరు, పారిశుధ్యం, సాగునీటి ప్రాజెక్టుల కోసం ఈ శాఖకు రూ. 94,800 కోట్లు కేటాయించారు.
13. గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ : పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఈ శాఖకు రూ. 85,522 కోట్లు కేటాయించినట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు.

### పన్నులు, ఇతర ప్రతిపాదనలు

పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యం కల్పించేందుకు పలు సంస్కరణలు ప్రతిపాదించారు. ఏప్రిల్ 2026 నుంచి 'కొత్త ఆదాయపు పన్ను చట్టం, 2025' అమల్లోకి రానుంది. విదేశీ పర్యటన ప్యాకేజీలపై టీసీఎస్ రేటును 2 శాతానికి తగ్గించారు. వ్యక్తిగత వినియోగం కోసం దిగుమతి చేసుకునే వస్తువులపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని 20% నుంచి 10%కి తగ్గించడం ద్వారా సామాన్యులకు ఊరట కల్పించారు. క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే 17 రకాల మందులపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు. మరోవైపు, ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ)ని 0.02% నుంచి 0.05%కి పెంచారు. మొత్తం మీద ఈ బడ్జెట్, దీర్ఘకాలిక వృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా మౌలిక వసతులు, తయారీ రంగాలపై దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

## భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్, చరిత్రాత్మకం

కాగా, ఈ బడ్జెట్ లో భారత్ భవిష్యత్ లక్ష్యాలను స్పష్టం చేసామని ఆ దిశగా సాగుతున్న ప్రయాణం కోసం తీసుకున్న నిర్ణయంగా వివరించారు. లోకల్ నుంచి గ్లోబల్ స్థాయికి భారత్ ఎదిగిందని చెప్పిన ప్రధాని యువశక్తిని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ ఉందని కితాబిచ్చారు. అదే విధంగా ఈ బడ్జెట్ లో యువతకు గేమింగ్, టూరిజం, క్రీడా సౌకర్యాలు.

వికసిత్ భారత్ ప్రయాణం వేగవంతా నికి తోడ్పాటు ఇస్తుందన్నారు. సంస్కరణలకు బడ్జెట్ నూతన ఉత్తేజాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. భారత్‌ను డేటా సెంటర్‌గా మార్చేందుకు ట్యాక్స్ హాలుడే ప్రకటించారని ఇది భారత్‌ను డేటా సెంటర్ హబ్‌గా మారుస్తుందని చెప్పారు. ఉద్యోగాల కల్పనకు కేంద్ర బడ్జెట్ మరింత దోహదం చేస్తుందని వివరించారు. కేంద్ర బడ్జెట్ నారీ శక్తిని ప్రతిబింబిస్తుందని ఈ బడ్జెట్‌లో ఈశాన్య ప్రాంతాల పర్యాటకంపై దృష్టి పెట్టినట్లు ప్రధాని పేర్కొన్నారు.

## అంబటి, జోగి రమేశ్ ఇళ్లపై దాడి వెనుక చంద్రబాబు

దర్శనమని ధ్వజమెత్తారు. గతంలో వైసీపీ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలు తప్పని కేంద్ర ప్రభుత్వ ల్యాబ్ లు ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్ఐ నివేదికలు నిర్ధారించాయని గుర్తుచేశారు. ఈ నిజాన్ని ప్రశ్నించినందుకే జీర్ణించుకోలేక అంబటి, జోగి రమేశ్ ఇళ్లపై దాడులు చేయించి నిప్పు పెట్టించారని ఆరోపించారు. "ఈ దుశ్చర్యలతో భయాన్ని కలిగించానని మీరు అనుకోవడం మీ భ్రమే. ఆ నిప్పు మీ ప్రభుత్వానికి మీరే పెట్టుకున్నారని గుర్తుంచుకోవాలి" అని చంద్రబాబును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ దాడులు ప్రజాస్వామ్యంపై రగిల్చిన మంటల వేడి, చంద్రబాబు సర్కారును దహించివేయక మానదని జగన్ హెచ్చరించారు. రానున్న కాలంలో ప్రజాగ్రహ జ్వాలలు ఉవ్వెత్తున ఎగిసి, ప్రభుత్వాన్ని బూడిద చేస్తాయని అన్నారు. "చరిత్ర చెప్పే సత్యం ఒక్కటే. హింసా జ్వాలలను రగిల్చే చేయి కాలక తప్పదు, అరాచక పాలన అంతం కాక తప్పదు. మీరు సృష్టించిన 'జంగిల్ రాజ్' భూస్థాపితం కావడం ఖాయం" అని జగన్ పేర్కొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌పై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ ఆర్థిక, సామాజిక సవాళ్లను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరుద్యోగం, తయారీ రంగం క్షీణత, రైతుల కష్టాలు వంటి కీలక సమస్యలను పరిష్కరించడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆదివారం విమర్శించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు. "ఉద్యోగాలు లేని యువత, పడిపోతున్న తయారీ రంగం, దేశం నుంచి తరలిపోతున్న పెట్టుబడులు, కుప్పకూలుతున్న కుటుంబ పొదుపు, రైతుల కష్టాలు, పొంచివున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభాలు, వీటన్నింటినీ బడ్జెట్ పట్టించుకోలేదు.

దిద్దుబాటు చర్యలకు నిరాకరిస్తున్న ఈ బడ్జెట్, భారతదేశ వాస్తవ సంక్షోభాల పట్ల గుడ్డిగా వ్యవహరిస్తోంది" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు ఇతర విపక్ష నేతలు కూడా బడ్జెట్‌పై పెదవివిరిచారు. వృద్ధిని పునరుద్ధరించడానికి, ఉపాధి కల్పించడానికి ఇందులో సరైన సంస్కరణలు లేవని విమర్శించారు.సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మరో అడుగు ముందుకేసి, స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమని ఆరోపించారు. "బీజేపీ బడ్జెట్ ఫలితం ఇదిగో, షేర్ మార్కెట్ భారీగా కుప్పకూలింది. ఆదివారం మార్కెట్ తెరుస్తారా లేదా అన్నది ప్రశ్న కాదు, అది ఇంకా ఎంత పడిపోతుందన్నదే అసలు ప్రశ్న అని మేము ముందే చెప్పాం" అని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని, కమీషన్లు దక్కించుకోవడానికి, బీజేపీ సొంత వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చడానికే దీన్ని రూపొందించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. "ఇది బీజేపీ తరహా అవినీతికి కంటికి కనిపించని లెక్కల చిట్టా" అని అఖిలేష్ అభివర్ణించారు.అనియంత్రితంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం సమయంలో పన్ను ఉపశమనం కల్పించకపోవడం 'పన్ను దోపిడీ' కిందకే వస్తుందని ఆయన విమర్శించారు.

సంపన్నులకు వ్యాపారం, ప్రయాణాల కోసం పదుల రకాల మినహాయింపులు ఇచ్చి, నిరుద్యోగులకు మాత్రం 'ఆశల ఖాళీ పళ్లెం' చూపించారని ఎద్దేవా చేశారు. ఈ బడ్జెట్ వల్ల మధ్యతరగతి ప్రజలు పూర్తిగా మోసపోయినట్లు భావిస్తున్నారని, పేదలు మరింతగా కుంగిపోతున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, చిరు వ్యాపారులు టెలిస్కోప్‌తో వెతికినా తమ కోసం ఇందులో ఏమీ కనిపించలేదని, ఇది తీవ్ర నిరాశాజనకమైన, దారుణమైన బడ్జెట్ అని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. బడ్జెట్‌పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇది విజన్, మిషన్, దిశానిర్దేశం లేని బడ్జెట్ అని, పూర్తిగా అబద్ధాలతో నిండి ఉందని ఆమె అభివర్ణించారు. ఢిల్లీ పర్యటనకు బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తోందని ఆరోపించారు.

"ఈ బడ్జెట్‌కు ఎలాంటి లక్ష్యం లేదు. ఇది పూర్తిగా పేదలు, మహిళలు, రైతులు, యువత, సామాన్యులతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకమైనది. విద్యా రంగానికి కేటాయింపులు లేవు. విద్యా సబ్సిడీ, సామాజిక భద్రతా సబ్సిడీ, ఎరువుల సబ్సిడీలను తగ్గించారు. ఇది పూర్తిగా అబద్ధాల కుప్ప" అని మమత తీవ్రంగా విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం ఒక్క పైసా కూడా కేటాయించలేదని ఆమె ఆరోపించారు. "మా రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదు. జీఎస్టీ రూపంలో మా డబ్బును వారే తీసుకెళ్లి, తిరిగి మేమే ఇస్తున్నట్టు గొప్పలు చెబుతున్నారు. ప్రభుత్వాన్ని నడిపే నైతిక హక్కు వారికి లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు

## 5 గంటల పాటు కేసీఆర్ విచారణ

అడిషనల్ ఎస్పీలు అరవింద్ కుమార్, కేఎస్ రావు బృందం పాల్గొంది. కేసీఆర్ సమాధానాలను అధికారులు క్షుణ్ణంగా రికార్డు చేసుకున్నారు. ఇప్పటికే ఈ కేసులో భాగంగా గత వారం మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్‌లను కూడా అధికారులు సుదీర్ఘంగా విచారించిన విషయం తెలిసిందే. అయితే కేసీఆర్ ఇచ్చిన సమాధానాల ఆధారంగా ఈ కేసులో తదుపరి నోటీసులు ఎవరికి అందనున్నాయి.? విచారణ ఏ మలుపు తిరగబోతోంది.? అన్నది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మరోవైపు కేసీఆర్ విచారణ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వద్దకు భారీగా చేరుకున్న బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు కొందరు కార్యకర్తలు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో తోపులాట జరిగి ఉద్రిక్తత చోటుచేసుకోవడంతో ముఖ్యమంత్రి నివాసం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఏడుగురు పోలీసు అధికారులను విచారించగా వారు ఇచ్చిన సమాచారంతోనే కేసీఆర్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి వినియోగించిన పరికరాలు ఎక్కడి నుంచి వచ్చాయి.? ఎవరి ఆదేశాల మేరకు ఇవి పనిచేశాయి.? అన్న అంశాలపై సిట్ దృష్టి సారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ మద్దతుదారుల వైపు చేయి ఊపుతూ లోపలికి వెళ్లారు. తదుపరి సిట్ అధికారులు ఈ వివరాలను కోర్టుకు సమర్పించనున్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి

తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు. కేంద్ర బడ్జెట్ 2026-27?లో తెలంగాణకు కేటాయింపులు ఉంటాయని ఆశించామని కానీ బడ్జెట్?లో తెలంగాణకు ఏమి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ మంత్రివర్గ సభ్యులు అనేక సందర్భాల్లో స్వయంగా ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు పదేపదే విజ్ఞప్తులు సమర్పించినప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించారని మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుతో సహా జీహెచ్ఎంసీల పరిధిలో పలు ప్రతిపాది అభివృద్ధి ప్రాజెక్టులకు సాయం కోరామని, రీజినల్ రింగ్ రోడ్ కోసం నిధులు అడిగామని, మెట్రో రైలు కోసం కేటాయింపులు ఉంటాయని ఆశించామని కానీ ఏది జరగలేదని అన్నారు.కేంద్రం రూ. 10 వేల కోట్ల బయోఫార్మా శక్తి పథకాన్ని ప్రకటించిందని అందులో తెలంగాణను గుర్తించలేదని అసంతృపత్తి వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో భారత్ బయోటెక్ ద్వారా ప్రపంచానికే ప్రాణవాయువునిచ్చిన హైదరాబాద్ నగరాన్ని ఫార్మా హబ్ కేటాయింపుల్లో విస్మరించడం అన్యాయమని అన్నారు. ఫార్మా రంగం అంటే హైదరాబాద్ గుర్తుకు వస్తుందని జీనోమ్ వ్యాలీ వంటి ఎకోసిస్టమ్ ఉందని, అయినప్పటికీ తెలంగాణ పేరును పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఎలక్ట్రానిక్స్ అంటే హైదరాబాద్ అయినా నగరాన్ని విస్మరించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. సెమీ కండక్టర్ పార్క్ రాష్ట్రానికి కేటాయించాలని అనేక సార్లు కేంద్రాన్ని కోరామని గుర్తు చేశారు. సెమీ కండక్టర్ పార్క్ ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్న హైదరాబాద్?ను పక్కన బెట్టారని అన్నారు. తమ విన్నపాన్ని తోసిపుచ్చి, ఇతర రాష్ట్రాలకు ప్రాధాన్యతనివ్వడం రాష్ట్ర యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీయడమే.కెమికల్ పార్కులు, సరసమైన క్రీడా వస్తువుల తయారీ, ఆరెంజ్ ఎకానమీతో పాటు రీజినల్ మెడికల్ వాల్యూ హబ్స్ ప్రోత్సాహం వంటి ప్రతిపాదిత ప్రాజెక్టులలో కూడా తెలంగాణ పేరు ప్రస్తావనకు రాలేదని అన్నారు. స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ కోసం రాష్ట్రం ఎంతో కృషి చేస్తోంది కానీ బడ్జెట్ లో కేటాయింపులు లేవని అన్నారు. ఆడియో-వీడియో, గేమింగ్ రంగాల్లో దేశానికే దిక్సూచిగా ఉన్న హైదరాబాద్‌ను కాదని 'ఆరెంజ్ ఎకానమీ'ని ముంబైకి తరలించడం వెనుక అంతర్యమేమిటి? అని ప్రశ్నించారు.సింగరేణి బొగ్గు గని ప్రాంతంలో అరుదైన ఖనిజాల ఆనవాళ్లు గుర్తించినప్పటికీ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రాజెక్టులో కూడా తెలంగాణ పేరును చేర్చలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించడమే కాకుండా, గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచేలా కేంద్రం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలన్న తమ లక్ష్యానికి కేంద్రం తోడ్పాటు అందించాల్సింది పోయి నిర్లక్ష్యం చేయడం వికసిత్ భారత్ లక్ష్యానికి ఆటంకమని అన్నారు.రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించినప్పటికీ, టూరిజం విషయంలో కూడా రాష్ట్రానికి నిధులు కేటాయింపు జరగలేదని అన్నారు. మేడారం సమ్మక్క- సారలమ్మ దర్శనానికి న్యూజిలాండ్ ట్రైబ్స్ కూడా వచ్చారని, కానీ కేంద్రం మాత్రం చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. తెలంగాణకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ఎంపీలందరూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి, రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాల్సిన ఆవశ్యకతను వారికి తెలియజేయాలని భట్టి విక్రమార్క కోరారు.

## ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఒక వరం

ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, అభివృద్ధి ప్రణాళికలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి ఈ బడ్జెట్ మరింత ఊతమిస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల బలోపేతానికి తాము ఇస్తున్న ప్రాధాన్యతకు అనుగుణంగా కేంద్రం 75 శాతం క్రెడిట్ గ్యారెంటీ ఇవ్వడం, రాష్ట్రం తరఫున మరో 20 శాతం అందిస్తుండటంతో ఈ రంగానికి భరోసా లభిస్తుందని తెలిపారు. మహిళలు, రైతులు, యువత సాధికారత సాధించేలా ఈ బడ్జెట్ ఉందని, ఇది 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత్ భారత్'గా, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. ఆర్థిక మంత్రి సమతుల్య బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, దేశానికి సరైన దిశానిర్దేశం చేసేలా ఉందని కొనియాడారు.

### - రవాణా, టెక్నాలజీ రంగాలకు పెద్దపీట

ఈ బడ్జెట్‌లో ప్రకటించిన మూడు కీలకమైన హైస్పీడ్ రైల్ కారిడార్లు (హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, బెంగళూరు-చెన్నై) ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా అమరావతి, తిరుపతి, పలమనేరు, చిత్తూరు వంటి కీలక ప్రాంతాలు అనుసంధానమవుతాయని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో ఉన్న 'రేర్ ఎర్త్ కారిడార్' ద్వారా విలువైన ఖనిజాలను వెలికితీసి, క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి మార్గం సుగమం అవుతుందన్నారు. ఐఎస్ఎం 2.0 కింద సెమీకండక్టర్ల కోసం రూ.40 వేల కోట్లు, టెక్స్‌టైల్ రంగానికి ప్రోత్సాహకాలు ఇవ్వడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. డేటా సెంటర్లకు 2047 వరకు పన్ను మినహాయింపులు ఇవ్వడం ఒక చారిత్రక నిర్ణయమని చంద్రబాబు అన్నారు. దీనివల్ల భారత్ గ్లోబల్ డేటా హబ్‌గా మారుతుందని, ఇప్పటికే విశాఖకు గూగుల్ వంటి సంస్థలు వస్తున్నాయని గుర్తుచేశారు. ఈ డేటా సెంటర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధికి ఊతమిచ్చి, భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో బిల్ గేట్స్ కూడా అమరావతిలో పర్యటించనున్నారని, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి నెక్స్ట్ జెన్ టెక్నాలజీలకు ఏపీ చిరునామాగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

### - పర్యాటకం, వ్యవసాయ రంగాలకు ఊతం

కేంద్ర బడ్జెట్‌లో అరకు ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశాన్ని చేర్చడం హర్షణీయమని సీఎం అన్నారు. దీంతోపాటు పులికాట్ సరస్సు అభివృద్ధికి నిధులు కేటాయించడం వల్ల ఫ్లెమింగో వంటి అరుదైన పక్షుల సంరక్షణకు, పర్యాటక వృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈస్ట్ కోస్ట్ కారిడార్, అంతర్గత జలరవాణాకు నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్రంలోని వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం లాజిస్టిక్స్ పరంగా గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కొబ్బరి, జీడి, కోకో, చందనం వంటి ఉద్యాన పంటలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా రాయలసీమను ప్రపంచంలోనే అత్యుత్తమ హార్టికల్చర్ క్లస్టర్‌గా తీర్చిదిద్దుతామని, 'పూర్వోదయ' పథకం నిధులు ఇందుకు దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు ఈ ఏడాది గేమ్ ఛేంజర్‌గా మారుతుందని, ఇది బయోసైన్స్‌లో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతుందని చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య వారసత్వంగా వచ్చిన సమస్యలను పరిష్కరించుకుంటూ, కేంద్ర బడ్జెట్ అందించిన అవకాశాలను అందిపుచ్చుకుని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## మలయాళీగా ఈ బడ్జెట్ నన్ను సంతృప్తి పర్చలేదు : శశిథరూర్

ఒక మలయాళీగా కేంద్ర బడ్జెట్ తనను సంతృప్తిపర్చలేదని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో కేరళ పేరునే ప్రస్తావించకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పారు. ఆయుర్వేదం విషయంలోగానీ, మత్స్యకారులు విషయంలో గానీ, కొబ్బరి తోటల విషయంలోగానీ కేరళ పేరు ప్రస్తావనకు రాకపోవడం శోచనీయమని అన్నారు. 'కేరళకు ఆయుర్వేదంతో సుదీర్ఘ సంబంధం ఉంది. అందుకే 'ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదను కేరళ పెడుతామనే ప్రకటన వస్తుందని ఎదురుచూశాం. కానీ ఆ ప్రస్తావన ఎక్కడుంది..? ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేస్తాం అన్నారు. కానీ ఎక్కడ అనేది చెప్పలేదు. కనీసం కేరళ పేరును కూడా బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. ఆఖరికి మత్స్యకారులు, కొబ్బరి తోటల విషయంలో కూడా కేరళ పేరు ప్రస్తావన రాలేదు' అని శశిథరూర్ అన్నారు. గత కొన్నేళ్లుగా చేస్తున్న బడ్జెట్ ప్రసంగాలలో ఇది చాలా చిన్నదని థరూర్ చెప్పారు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వారి కోసం ప్రభుత్వం ఎటువంటి ప్రోత్సాహక చర్యలు తీసుకోలేదని పెదవి విరిచారు. భవిష్యత్తులో కేంద్రం ఏం చేయబోతోందనే విషయంలో ఎలాంటి వివరాలు లేవన్నారు. ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కోసం 15 ఏళ్లుగా ఎదురుచూస్తున్నామని, దానిపై ఎటువంటి ప్రకటన రాలేదని అన్నారు.

## ఆదివాసి బిడ్డను..

# పారిపోయే రకాన్ని కాదు

మేడారం జాతర దిగ్విజయాన్ని జీర్ణించుకోలేక కొందరు చేసే కుట్రలకు భయపడబోనని మంత్రి తెలిపారు.

### - కష్టపడి పనిచేసిన సిబ్బందిని అభినందించిన సీతక్క

మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించినట్లే, జాతర అనంతరం చేపట్టాల్సిన పనులన్నీ సమర్థంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. 5 వేలకు పైగా పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి మేడారం పరిసరాలను పూర్తిగా పరిశుభ్రం చేస్తున్నామని, రేయింబవళ్లు కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

### - కొన్నిచోట్ల ట్రాఫిక్ జామ్ సమస్య నిజమే..

వీఐపీల అధిక రాకపోకల కారణంగా కొన్ని చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడిన మాట వాస్తవమేనని, ఆ సమయంలో ఆర్టీసీ బస్సులు కూడా చిక్కుకుపోయాయని సీతక్క వివరించారు. అయితే ఘట్టమ్మ దేవాలయం వద్ద ట్రాఫిక్ జామ్ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నాం, ఘట్టమ్మ దర్శనం అనంతరం సమ్మక్కకు వచ్చే సంప్రదాయం దృష్టిలో ఉంచుకుని అక్కడ సజావుగా రాకపోకలు కొనసాగించగలిగామని చెప్పారు. ఈసారి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించగలిగామని మంత్రి సీతక్క తెలిపారు. భక్తితో పాటు బాధ్యత, సంయమనం పాటిస్తూ దర్శనాలకు రావాలన్న తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి ఫలించిందని, అందుకే సమ్మక్క సారక్క జాతర బ్రహ్మాండంగా సాగిందని మంత్రి పేర్కొన్నారు. సమ్మక్క--సారలమ్మలతో తమకు భావోద్వేగ బంధం ఉందని, అందుకే ప్రతి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించామని చెప్పారు.

### - పనులు పూర్తి చేయడం వల్లే రద్దీ పెరిగింది..

గుడి నిర్మాణ బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుందని, జాతరకు ముందే శాశ్వత నిర్మాణ పనులు పూర్తి కావడం వల్లే భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిందని తెలిపారు. గతంలో జాతరకు ముందు రోజుకు ఒకటి--రెండు లక్షల మంది మాత్రమే వచ్చేవారని, కొత్త గుడి నిర్మాణం అనంతరం ఒక్క రోజులోనే ఎనిమిది లక్షల మంది వరకు భక్తులు తరలివచ్చారని చెప్పారు. తాత్కాలిక ఏర్పాట్లకు బదులు శాశ్వత ఏర్పాట్లు చేయడం వల్లే ఈ రద్దీ సాధ్యమైందని వివరించారు. త్రాగునీరు, టాయిలెట్లు ముందస్తుగానే సిద్ధం చేశామని తెలిపారు.

సమ్మక్కను సకాలంలో గద్దెలపైకి తీసుకురావడంలో పూజారులు సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. కొంతమంది కొత్త పోలీస్ సిబ్బంది పూజారులను గుర్తించలేక పొరపాటు జరిగిందని, అది ఉద్దేశపూర్వకంగా చేసింది కాదన్నారు. మేడారంలోనే ఒకరోజు ఉండి క్యాబినెట్ నిర్ణయాలు తీసుకోవడం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శుక్రవారం వీఐపీ తాకిడి ఎక్కువగా ఉండటంతో కొందరు వీఐపీలు 30 నుంచి 40 వాహనాలతో రావడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడిందని, ఆ సమయంలో కూడా రాజకీయాలు చేయడానికి కొందరు ప్రయత్నించారని విమర్శించారు.

### - భక్తులు పూర్తిగా సహకరించారు..

అయినా సాధారణ భక్తులు పూర్తి స్థాయిలో సహకరించడంతో పసర దారిలో ట్రాఫిక్ జామ్ లేకుండా నిర్వహించగలిగామని సీతక్క చెప్పారు. భక్తులు సజావుగా దర్శనాలు చేసుకుని ఆనందంతో తిరిగివెళ్లారని, కొంతమంది భక్తులకు కలిగిన అసౌకర్యానికి ప్రభుత్వం చింతిస్తుందన్నారు. ఈ జాతర అనుభవాల ఆధారంగా వచ్చే జాతరలో ట్రాఫిక్ జామ్ పూర్తిగా లేకుండా మరింత పటిష్ట చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తల్లుల జనప్రవేశం నుంచి వనప్రవేశం వరకు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించామని, ఆ అప్రమత్తత వల్లే కోట్లాది మంది భక్తులు వచ్చినా మేడారంలో సజావుగా దర్శనాలు సాధ్యమయ్యాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మేడారం జాతరలో ప్రమాదాలు జరుగుతాయని కొందరు స్వామీజీలు తప్పుడు ప్రచారాలు చేశారని, సమ్మక్క సారక్కలపై ప్రజల్లో పెరుగుతున్న భక్తిని కొందరు తట్టుకోలేకపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు.

## కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి

# ప్రభుత్వం అండ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గంజాయి ముఠా దాడిలో గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతిచెందిన సంగతి తెలిసిందే. దాదాపు వారం రోజులుగా ప్రాణాలతో పోరాడిన సౌమ్య, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా పరిస్థితి విషమించడంతో శనివారం రాత్రి కన్నుమూశారు. ఈ క్రమంలోనే సౌమ్య కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం సౌమ్య మృతదేహానికి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అనంతరం జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ సంఘటన చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. అయితే విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్నందుకు ఎక్సైజ్ శాఖకు అభినందనలు తెలిపారు. ఎక్సైజ్ విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు ఆయుధాలు సమకూర్చుతామని చెప్పారు.సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం నుంచి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు మంత్రి జూపల్లి తెలిపారు. సౌమ్య సర్వీస్ కాలం అంటే రిటైర్మెంట్ వయసు వరకు వచ్చే వేతనాన్ని ఆమె కుటుంబసభ్యులకు చెల్లిస్తామని చెప్పారు. విధి నిర్వహణలో ఆమె చూపిన తెగువ, నిబద్ధత స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది కూడా ఒక రోజు వేతనాన్ని సౌమన్య కుటుంబానికి విరాళంగా అందజేయాలని నిర్ణయించారని తెలిపారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులపై మరింత కఠినమైన చర్యలు తీసుకుంటామని మంత్రి జూపల్లి హామీ ఇచ్చారు.

### - సౌమ్య మృతిపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలు కోల్పోవడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సౌమ్య మృతికి కారణమైన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సౌమ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పనిచేసే వారికి పట్టం..

# మారకుంటే నమస్కారం

మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికి ఉన్నత పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. "ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టకున్నా పార్టీ జెండా మోసిన షణ్ముఖ రెడ్డికి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడమే ఇందుకు నిదర్శనం. నిన్నటి వరకు సామాన్య కార్యకర్తగా ఉన్న ఆయన, ఈరోజు పార్లమెంట్ అధ్యక్షుడయ్యారు. ఇదే తెలుగుదేశం పార్టీలో ఉండే గుర్తింపు" అని పేర్కొన్నారు. తన కష్టాన్ని గుర్తించినందుకు షణ్ముఖ రెడ్డి భావోద్వేగానికి గురై అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్ని సంక్షోభాలు ఎదురైనా టీడీపీ నిలదొక్కుకోగలిగిందని, అందుకే ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేనంతటి మెజారిటీని కూటమికి కట్టబెట్టారని చంద్రబాబు అన్నారు. వైసీపీ కనీసం ప్రతిపక్ష హోదాకు దరిదాపుల్లోకి కూడా రాలేకపోయిందని, ప్రజలతో మమేకమైతేనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. "నా రాజకీయ జీవితం 2028 నాటికి 50 ఏళ్లకు చేరుకుంటుంది. ప్రజల భవిష్యత్, వారి సంక్షేమం కోసమే నా ప్రతి ఆలోచన ఉంటుంది" అని తెలిపారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, ఒకే సీజన్‌లో హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, లేదంటే ఈ ప్రాంతం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనేదని గుర్తుచేశారు. "రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం. దేశంలోనే ఉద్యాన ఉత్పత్తుల్లో రాయలసీమ అగ్రస్థానంలో ఉంది. దీనిని మరింత అభివృద్ధి చేస్తాం" అని హామీ ఇచ్చారు. అమరావతి వంటి నగరాలు దేశానికి అవసరమని ఆర్థిక సర్వే కూడా చెప్పిందని గుర్తుచేశారు.తన పాలనా శైలిని వివరిస్తూ, "నేను నిర్మొహమాటంగా మాట్లాడతా, వాస్తవాలు చెబుతా. తప్పులు సరిచేసుకోమని సూచిస్తా. అప్పటికీ పనితీరు మార్చుకోకపోతే నమస్కారం పెట్టి పక్కన పెడతాను" అని గట్టిగా హెచ్చరించారు. ప్రతి వారం ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తున్నానని, కార్యకర్తలకు, తనకు మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా టెక్నాలజీని వినియోగిస్తున్నామని చెప్పారు. కూటమిలోని మిత్రపక్షాలతో కలిసి పనిచేయాలని, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ.. కుప్పంలోని 150 చెరువులను నింపినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించాలని కోరారు.

## దివ్యాంగులు, కృత్రిమ అవయవాల

# ఉత్పత్తిపై కేంద్రం దృష్టి



న్యూఢిల్లీ: దివ్యాంగులు, కృత్రిమ అవయవాల ఉత్పత్తిపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. దివ్యాంగుల సహాయక పరికరాల ఉత్పత్తిని పెంచడానికి కృత్రిమ అవయవ తయారీని ప్రోత్సహిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. (ఖఅఅశీఅ దీబంస్త్రవ్ 2026) దివ్యాంగ్ సహారా పథకం కింద సహాయక పరికరాల ఉత్పత్తిని పెంచడంలో ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (అలిమ్‌కో)కు మద్దతు ఇస్తామని చెప్పారు. కాగా, ఏఐ ఇంటిగ్రేషన్, పరిశోధన, అభివృద్ధిలో కూడా పెట్టుబడులు పెడతామని సీతారామన్ తెలిపారు. ప్రధానమంత్రి దివ్యశ కేంద్రాలను బలోపేతం చేయడానికి, వికలాంగులకు సహాయక పరికరాలను సులభంగా యాక్సెస్ చేసే ఆధునిక రిటైల్-శైలి కేంద్రాలైన సహాయక టెక్నాలజీ మార్ట్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. దేశవ్యాప్తంగా దివ్యాంగులకు గౌరవప్రదమైన జీవనోపాధి అవకాశాలను సృష్టించడానికి ఈ చొరవ దోహదపడుతుందని వివరించారు.

మరోవైపు మానసిక ఆరోగ్యం పట్ల ప్రభుత్వ నిబద్ధతను కేంద్ర మంత్రి సీతారామన్ పునరుద్ఘాటించారు. నిమ్హాన్స్-2ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 'ఉత్తర భారతదేశంలో మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం జాతీయ సంస్థలు లేవు. అందువల్ల నిమ్హాన్స్-2ను ఏర్పాటు చేస్తాం. జార్ఖండ్‌లోని రాంచీ, అస్సాంలోని తేజ్‌పూర్‌లోని జాతీయ మానసిక ఆరోగ్య సంస్థలను కూడా ప్రాంతీయ అగ్రశ్రేణి సంస్థలుగా అప్‌గ్రేడ్ చేస్తాం' అని అన్నారు.

## రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలన : తక్కలపల్లి చంద్రరావు



ఐనవోలు(హనుమకొండ) : కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక, డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపల్లి చంద్రారావు మండల కన్వీనర్ తంపుల మోహన్ మండిపడ్డారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఫోన్ టాపింగ్ కేసు విచారణలో భాగంగా సిట్ నోటీస్ విచారణను నిరసిస్తూ మండల కేంద్రంలో రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని నిరసన తెలియజేస్తున్న నాయకులు, పార్టీ శ్రేణులను ఎస్సై పస్తం శ్రీనివాస్ బలవంతంగా పక్కకు పంపించారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేతులో ఉంది కదా అని అధికార దుర్వినియోగం చేస్తున్నట్లుగా ఆరోపించారు. రాష్ట్రంలో ఆరాచక, అవినీతి పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రఘువంశీ, సర్పంచులు అశోక్ రావు, ఉస్మాన్‌అలీ, ఏలియా, మాజీ సర్పంచులు దేవేందర్, శ్రీనివాస్ రావు, ఎంపీటీసీలు రాజు, గణేశ్, మాజీ ఉప ఎల్లగౌడ్, సర్పంచ్ సతీశ్, ప్రకాశ్, నాయకులు రవికుమార్, అశోక్, తిరుపతి, నరేశ్, చందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబటిపై దాడి..

## కేంద్ర హోంశాఖకు వైసీపీ ఫిర్యాదు



అమరావతి : వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు పై దాడి, హత్యాయత్నంపై వైసీసీ కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేసింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపిస్తూ లేఖ రాసిందని సీనియర్ నాయకుడు, వైసీపీ పార్లమెంటరీ నాయకుడు వైవి సుబ్బారెడ్డి వివరాలను వెల్డించారు. అంబటిపై టీడీపీ గూండాల దాడి, అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.రాష్ట్రంలో ప్రతిపక్షాల నాయకుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. కాపాడాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని, ఫలితంగా అంబటి ఇంటిపై రాళ్లు, కర్రలతో దాడికి దిగి ఆస్తులు, వాహనాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. ఏపీలో శాంతి భద్రతల పునరుద్ధరణకు వెంటనే జోక్యం చేసుకోవాలని కోరినట్లు వివరించారు. ఏపీలో పరిస్థితులు మరింత దిగజారకుండా తగిన చర్యలు తీసుకోవాలనికోరారు.

## హైటెక్ సిటీలో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ



కొండాపూర్ : ' క్యాన్సర్ భయం వద్దు అవగాహన ఉంటే విజయం మనదే' అంటూ హైటెక్ సిటీ మెడికవర్ క్యాన్సర్ ఇన్సిటిట్యూట్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఆదివారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో 100 మంది మహిళా రైడర్లు పాల్గొని క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ర్యాలీని మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ టీ సాయి మనోహర్, ఇండియా గ్లోబల్ అంబాసిడర్ మిజాలీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రయాణించడం మన ప్రాణాలకు రక్షణయితే, మహిళలు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవడం ద్వారా క్యాన్సర్ నుంచి రక్షించుకోగలమన్నారు. కార్యక్రమంలో వైద్యులు, ఔత్సాహిక రైడర్లు పాల్గొన్నారు

## నాచారం సర్కిల్‌లో టౌన్ ప్లానింగ్

# అవినీతి బట్టబయలు

- మల్లాపూర్ రహదారిపై శివ హోటల్ పక్కన భారీ అక్రమ షెడ్ నిర్మాణం
- నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేయకుండా లంచాలతో మౌనమా.?
- డ్యూటీలో నిర్లక్ష్యం చేస్తున్న చైన్ మెన్ పై చర్యలు ఉండవా.? ఉన్నత అధికారులు చోద్యం చూస్తున్నారా.?





**నాచారం (ప్రశ్న న్యూస్)** నాచారం సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ ప్రధాన రహదారిపై శివ హోటల్ పక్కన భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతోందని దీని వెనక టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి నిలువెత్తు నిదర్శనంగా మారిందని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వాహన రద్దీతో నిండే ప్రధాన రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్ నిర్మాణం చేపట్టినా నాచారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగా లంచాలు తీసుకొని కళ్లుమూసుకున్నారనే ఆరోపణలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణం చైన్‌మెన్ బాధ్యతారాహిత్యంతోనే కొనసాగుతోందని స్థానికులు మండిపడుతున్నారు. ప్రాథమికంగా అక్రమ నిర్మాణాలను అడ్డుకోవలసిన చైన్ మెన్ ఇంత భారీ షెడ్ నిర్మాణం జరిగిన ఎందుకు అడ్డుకోలేదని ఎంత భారీ స్థాయిలో అమ్ముడుపోయారో ఉన్నత అధికారులే అర్థం చేసుకోవాలని స్థానికులు పేర్కొంటున్నారు. మున్సిపల్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్న విషయాన్ని గుర్తించినప్పటికీ కేవలం నోటీసులు ఇచ్చి, లంచాలు తీసుకొని చర్యలు తీసుకోకుండా వదిలేశారని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. రోడ్డు వెడల్పు, ప్రజల భద్రత, ట్రాఫిక్ సమస్యలను పూర్తిగా విస్మరించి అక్రమ షెడ్‌కు అధికారుల మౌన మద్దతు లభిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతిలో మునిగి తేలుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు, నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్పందించి ఈ అక్రమ షెడ్ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన చైన్ మెన్, అధికారులపై కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే నాచారం సర్కిల్ మొత్తం అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# బీఆర్ఎస్ ముఖ్య నేతలు, పార్టీ ప్రజాప్రతినిధులతో సమావేశం

### - మున్సిపల్ ఎన్నికల పై కేసీఆర్ దిశానిర్దేశం





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో గత కొన్ని రోజులుగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆదివారం సిట్ అధికారులు ప్రశ్నించారు. రాత్రి ఏడున్నరకు విచారణ పూర్తి అయిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నంది నగర్ నుంచి తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తూ లోపలికి వెళ్లారు. చాలా యాక్టివ్‌గా కనిపించారు. సిట్ విచారణపై ఆయన మీడియాతో మాట్లాడతారని మొదట ప్రచారం జరిగింది. కానీ ఆయన మాత్రం దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. సిట్ విచారణ జరిగిన తీరుపై లాయర్లు, కేటీఆర్, హరీష్‌తో చర్చించినట్టు సమాచారం అందుతోంది. అంతే తప్ప ఇంకా ఎక్కడ కూడా సిట్ ప్రస్తావన రాలేదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

### - పార్టీ బలోపేతం, మున్సిపాలిటీ ఎన్నికలపై కేసీఆర్ రివ్యూ

అయితే అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలతో ప్రత్యేకంగా కేసీఆర్ సమావేశమయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నిలపై చర్చించారు. అభ్యర్థుల విజయావకాశాలపై ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఇన్‌ఛార్జ్‌లతో ప్రతి మున్సిపాలిటీ గురించి అడిగి తెలుసుకున్నారు. రెబల్స్ ఎక్కడెక్క ఉన్నారు. వారితో మాట్లాడి నామినేషన్లు ఉపసంహరించేలా చేయాలని చెప్పారు. కచ్చితంగా ఎక్కువ మున్సిపాలిటీలు గెలుస్తున్నామని నేతలకు కేసీఆర్ చెప్పారు.

### - పార్టీ చాలా బలంగా ఉందని చెప్పిన కేసీఆర్

బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో చాలా బలంగా ఉందని కేసీఆర్ నేతలకు తెలిపారు. క్షేత్రస్థాయి సమాచారం తనకు ఎప్పటికప్పుడు వస్తుందని వివరించారు. మున్సిపాలిటీల్లో మంచి ఫలితాలు చూస్తామన్న ఆయన ప్రజల ఆదరణ బీఆర్ఎస్ వైపే ఉందని పేర్కొన్నారు. తొందరపాటుతో పార్టీ మారిన చాలా మంది మళ్లీ గులాబీ గూటికి వచ్చేందుకు రెడీ అవుతున్నారని కేసీఆర్ వెల్లడించారు. ముఖ్యంగా రంగారెడ్డి, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులు చాలా మంది సంప్రదిస్తున్నట్టు తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ నుంచి సీనియర్లు, కీలక నేతలు గులాబీ కండువాలు కప్పుకోనున్నారని హింట్ ఇచ్చారు.

### - భారీగా చేరికలతో ఉన్న వారికి ఇబ్బంది రాదని హామీ

ఇప్పుడు ఉన్న నేతలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నేతల చేరికలు ఉంటాయని కేసీఆర్ తెలిపారు. అందరికీ ప్రాధాన్యత ఇస్తామని, కొత్తగా చేరేవారిని కలుపుకొని వెళ్లాలని సూచించారు. ప్రజల్లో పార్టీ మంచి మైలేజీ వస్తుందని ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులకే గుర్తింపు వస్తుందని హితవు పలికారు. కొత్తగా

## శ్రీవారితో పెట్టుకుంటే

# ఈ జన్మలోనే అనుభవిస్తారు

### - సిట్ నివేదికపై చంద్రబాబు ఫస్ట్ రియాక్షన్



అమరావతి (ప్రశ్న న్యూస్) తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం ఇప్పుడు ఏపీ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ అంశం మీద ఇన్ని రోజులు సోషల్ మీడియా వేదికగా టీడీపీ వర్సెస్ వైసీపీ రాజకీయాలు నడవగా ఇప్పుడు క్షేత్రస్థాయిలో రెండు పార్టీలు ఢీ అంటే ఢీ అంటున్నాయి. ఈ క్రమంలోనే వైసీపీ నేతల అనుచిత వ్యాఖ్యలు టీడీపీ శ్రేణుల ఆగ్రహావేశాలతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు వేడి పుట్టిస్తున్నాయి. అయితే తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసుపై సీబీఐ సిట్ నెల్లూరు కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయడమే ఇందుకు కారణం. ఈ ఛార్జ్‌షీట్‌ను ఏ పార్టీకి ఆ పార్టీ తమకు అనుకూలంగా చెప్పుకుంటున్నాయి. ఈ క్రమంలోనే సిట్ నివేదికపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారిగా స్పందించారు. చిత్తూరు జిల్లా కుప్పంలో విలేకర్లతో మాట్లాడిన చంద్రబాబు ఈ క్రమంలోనే ఈ వ్యవహారం మీద స్పందించారు. తిరుమల పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రమన్న చంద్రబాబు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమల పవిత్రతను కాపాడేలా చర్యలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగానే శ్యామలరావును టీటీడీ ఈవోగా నియమించినట్లు తెలిపారు. శ్యామలరావు తిరుమల లడ్డూలో ఉపయోగించే నెయ్యిపై ఎన్‌డీడీబీ రిపోర్టు అడిగారని ఆ నివేదిక వచ్చిన తర్వాతనే కల్తీ నెయ్యి విషయంపై తాను మాట్లాడానని చంద్రబాబు తెలిపారు.

నెయ్యిలో యానిమల్ ఫ్యాట్ కలిసిందని రిపోర్టు వచ్చిన తర్వాతే తాను మాట్లాడినట్లు చంద్రబాబు వెల్లడించారు. అయితే తన మాటలపై నానా యాగీ చేశారని సుప్రీంకోర్టు వరకూ వెళ్లారని వివరించారు. ఆ తర్వాత కల్తీ నెయ్యి కేసు దర్యాప్తు కోసం సిట్ వేశారన్నారు. అయితే వైసీపీ నేతలు ఇప్పుడు తనను క్షమాపణలు చెప్పాలన్నారని వాళ్లనేం అనాలంటూ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను నమ్మే దేవుడు తిరుమల శ్రీవారు అని చెప్పిన చంద్రబాబు ఇప్పటి వరకూ ఎప్పుడూ కూడా వైకుంఠ ద్వారం గుండా వెళ్లి శ్రీవారిని దర్శించుకోలేదన్నారు. తిరుమలలో మహాపాపం చేశారన్న చంద్రబాబు తిరుమల వెంకన్నతో పెట్టుకుంటే ఈ జన్మలోనే అనుభవిస్తారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో ముద్దాడ రవిచంద్రకు అదనపు బాధ్యతలు అప్పగించారు. అయితే ఈ విషయం మీద స్పందించేందుకు చంద్రబాబు నిరాకరించారు.

## తడగొండలో మున్నూరుకాపు సేవా సంఘం
# నూతన కమిటీ బాధ్యతలు స్వీకారం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని తడగొండ గ్రామంలో ఆదివారం శ్రీ రాజరాజేశ్వర మున్నూరుకాపు సేవా సంఘం నూతన పాలకవర్గం ఏర్పాటైంది. సంఘం అధ్యక్షుడిగా సింగరి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టారు. గౌరవ అధ్యక్షుడిగా రేండ్ల కనకయ్య, ఉపాధ్యక్షులుగా చిందం తిరుపతి, పొన్నం రాంబాబు ఎంపికయ్యారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా ముధాం శ్రీనివాస్, కోశాధికారిగా చేపూరి మహిపాల్, రైటర్ గా బొడ్డు రమేష్, సంయుక్త కార్యదర్శిగా ఆకుల జలంధర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బుర్ర బాలయ్య, రేండ్ల లచ్చయ్య, తోట లచ్చయ్య, చల్ల లచ్చయ్య, చేపూరి రమేష్ ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్, సంఘం మాజీ అధ్యక్షుడు బుర్ర రాజు, కుల సంఘ పెద్దలు ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి, సంఘ ఐక్యత కోసం కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ కు సిట్ నోటీసులు రాజకీయ డైవర్షనే

- రాజకీయ కక్ష సాధింపులే సిట్ చర్యలు
- బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు : అనుముల భాస్కర్
- నల్ల బ్యాడ్జీలతో కేసీఆర్ కు సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర మాజీ, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. సిట్ ద్వారా కేసీఆర్కు నోటీసులు జారీ చేయడం రాజకీయ ప్రేరేపిత చర్యేనని పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు, నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ, సిట్ విచారణలను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తోందన్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులను వరుసగా సిట్ విచారణలకు పిలుస్తూ రాజకీయ ఒత్తిడి తేవాలని చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పరిపాలన వైఫల్యాలపై దృష్టి మరల్చేందుకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారని అన్నారు. రైతుల సమస్యలు, నిరుద్యోగం, ఎన్నికల హామీల అమలు వంటి ప్రధాన అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవుపలికారు.. ఈ నిరసన కార్యక్రమంలో బోయినిపల్లి మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌడవెల్లిలో సీఎం దిష్టిబొమ్మ దహనం



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. గ్రామంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గోమారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు జగన్ రెడ్డి, శ్రీనివాసరాజు, సుదర్శన్ రెడ్డి, సంతోష్ భాను, సదానంద్, రాజగోపాల్ రెడ్డి, యుగపతి పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణను తీసుకొచ్చిన కెసిఆర్ పై సిట్ నోటీసులు ఇవ్వడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇది రాజకీయ కక్ష సాధింపే తప్ప మరి ఏమీ లేదని పాలనను గాలికి వదిలేసి ఇలా కక్ష సాధింపు చర్యలకు సీఎం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నాడని ఆరోపించారు. కెసిఆర్ పై ఎన్ని కేసులు పెట్టిన ఏం చేయలేరని పేర్కొన్నారు. కెసిఆర్ ను ఇబ్బందులు పెట్టే చర్యలను మానుకొని పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు.

# శామీర్పేట్ లో కేసీఆర్ కు ఘన స్వాగతం



మేడ్చల్( ప్రశ్న న్యూస్) సిట్ ముందుకు హాజరు కావడానికి వెళ్లిన కేసీఆర్ కు శామీర్పేట వద్ద ఆ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. తన ఫామ్ హౌస్ నుండి జూబ్లీహిల్స్ లోని నంది నగర్ లోని తన నివాసంకు వెళుతుండగా శామీర్పేట్ వద్ద కెసిఆర్ కాన్వాయ్ ని ఆపి పూలతో స్వాగతం. అంతకుముందు కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట ర్యాలీని నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణను సాధించి పదేళ్లు సీఎంగా ఉన్న చంద్రశేఖర రావుకు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాక బి ఆర్ ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పాలనను గాలికి వదిలేసారని, సీఎం రేవంత్ రెడ్డి చర్యలను పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి ఓటుతోనే సమాధానం చెబుతామని హెచ్చరించారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాము



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్ ) శ్రీకాళహస్తి వైయస్సార్సీపి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన తిరుపతి జిల్లా దివ్యాంగుల విభాగం జనరల్ సెక్రటరీగా 16 వ వార్డు కుమారస్వామి తిప్ప ఇమామ్ వీధి కి చెందిన షేక్. ఖాదర్ బీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా, వైఎస్ఆర్సిపి మాజీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి షేక్ ఖాదర్ బీ ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం షేక్ ఖాదర్ బీ మాట్లాడుతూ. తమ పై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాజీ శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు కి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అదేవిధంగా, దివ్యాంగుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ షేక్ సిరాజ్ భాష, వైసీపీ మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షుడు హతాన్ ఫరీద్, షేక్ సాగిర్ బీ, సయ్యద్ ఆరిఫ్ పుల్లా, బావాజీ, ఫిరోజ్ ఎం.డి, షేక్ సాదిక్ భాష, గఫూర్, జి. హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరికలు



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) ఎల్లంపేట మున్సిపల్ పరిధి 2వ వార్డ్ లో బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరారు. రెండో వార్డు సురేష్ అనిత, రెండవ వార్డ్ ఇంచార్జ్ చాపరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగురాజు, రామకృష్ణారెడ్డి బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వారు కాంగ్రెస్ పార్టీలో చేరారని పేర్కొన్నారు.

# వాట్సాప్ గ్రూప్ లో కించపరిచే పోస్టులను పెట్టవద్దు

## మేడ్చల్ సిఐ సత్యనారాయణ



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ నియోజకవర్గంలోని ఎల్లంపేట మున్సిపల్ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గ్రామాలలోని వాట్సాప్ గ్రూప్ లో ఎలాంటి కించపరిచే పోస్టులను పెట్టవద్దని, పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ సీఐ సత్యనారాయణ హెచ్చరించారు.

ఏ వ్యక్తులపై గాని, పార్టీలను కించపరిచే విధంగా పోస్టులను పెట్టవద్దని తెలిపారు. అన్ని వాట్సాప్ గ్రూపులపై పోలీసుల నిఘా ఉంటుందని, ఎవ్వరు కూడా ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడవద్దని తెలిపారు.

# స్వర్ణముఖి నదిలో త్రిశూల స్నానం.



శ్రీకాళహస్తి ( ప్రశ్న న్యూస్ ) శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు 15 రోజుల ముందు, మాఘ పౌర్ణమి నాడు ఆగమోక్తంగా త్రిశూల స్నానం ఏటి ఉత్సవం నిర్వహిస్తారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులతో పాటు త్రిశూలానికి స్వర్ణముఖి నదిలో ప్రత్యేక పూజలు, స్నానం ఆచరించి నది పుష్కరం కన్నుల పండువగా సాగింది. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నదులకు పుష్కరాలు నిర్వహిస్తుంటారు. అయితే స్వర్ణముఖినదికి ప్రతి ఏటా పుష్కరం నిర్వహించడం ఆనవాయితీ. ఈ పుష్కరాన్ని ఏటి ఉత్సవం, త్రిశూలస్నానం అని కూడా అంటారు. పుష్కరం సందర్భంగా శాస్త్రోక్తంగా సద్యోముక్తి వ్రతం, చక్రస్నానం, త్రిశూల స్నానం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పంచమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిగాయి. శ్రీ స్వామి, అమ్మవారు, వినాయకస్వామి, సుబ్రమణ్యంస్వామి, చండికేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు స్వర్ణముఖి నదిలో ఘనంగా పుష్కర పూజలు నిర్వహించారు. పూజల కోసం నదిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోనేరు వద్ద వేదపండితులు పంచమూర్తులకు శాస్త్రోక్తంగా సద్యోముక్తి వ్రతం చేశారు. ప్రత్యేక పూజలు అనంతరం త్రిశూలానికి నదిలో స్నానం చేయించారు. మాఘస్నానం నదిపుష్కర విశేషాలను భక్తులకు అర్చకులు వివరించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు నదిలో పవిత్ర పుణ్యస్నానాలు చేశారు. అనంతరం పట్టణంలో ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించడమైనది.

సదరు కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు కోలా వైశాలి, కొమ్మనబోయిన రజిని, రాఘవయ్య, గోపీనాథ్, శైలజ, ఆలయ కార్యనిర్వహణాధికారి టీ. బాపిరెడ్డి దంపతులు, డి ఈ ఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు, శ్రీకాళహస్తి డి.ఎస్.పి నరసింహారావు, శ్రీకాళహస్తి పట్టణ సిఐ ప్రకాష్, ఆలయ వేద పండితులు అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు, జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకోకపోతే బట్టలు ఊడదీసి కొడతాం



శ్రీకాళహస్తి( ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు. ఎం సుబ్బయ్య. అంబటి రాంబాబు, జోగి రమేష్ వీళ్లిద్దరు నోటికి వచ్చినట్టు చంద్రబాబునాయుడు ని మరియు లోకేష్ బాబు ని మీ ఇష్టం వచ్చినట్లు నోటికి వచ్చినట్టు తిట్టడం సబబు కాదు అంబటి రాంబాబు నీలాగా అరగంటకు ఒక అమ్మాయిని గంటకు ఒక అమ్మాయిని మార్చే తత్వం నీలాగా దొంగలాగా బతికే మనస్తత్వం నీలాంటి అబద్ధాలు చెప్పే దగా కోర లాంటి బ్రతుకు మా చంద్రబాబుది కాదు అలాంటి దేవుని పట్టుకుని నువ్వు నిన్న బండ బూతులు తిడతావా నిన్ను ఏమని తిట్టాలి రా అంబటి రాంబాబు మేము గాని తిట్లు మొదలుపెడితే అంబటి రాంబాబు నువ్వు చెవిలో సీసం పోసుకొని నడిరోడ్డులో ఊరేసుకొని చావాలి అలాంటి సంస్కృతి మా మా చంద్రబాబు నాయుడు మా లోకేష్ మాకు నేర్పిలేదు అలాగే జోగి రమేష్ మీరు కూడా రెండు రోజుల నుంచి బుద్ధి లేదు మీరు గడ్డి తింటున్నారా మా చంద్రబాబు నాయుడు ని మా లోకేష్ బాబు ని ఇష్టమొచ్చినట్టు బడవ రాస్కెల్ అని తిడుతున్నావ్ నువ్వు పెద్ద లుచ్చా నువ్వు పెద్ద బడా గోర్ నువ్వు మద్యం కల్తీ కేసులో జైలుకి పోయి వచ్చినోడివి నీ మీద దొంగను ముద్ర పడింది అలాంటి ముద్రలు మా చంద్రబాబునాయుడు మీద గాని మా లోకేష్ బాబు మీద పడలేదే గతవారం రోజుల నుంచి జోగి రమేష్ అంబటి రాంబాబు మీ నోటికి వచ్చినట్టు మీరు మాట్లాడుతున్నారు . మేము గాని కన్నెర్ర చేస్తే మాకు గాని స్వేచ్ఛ ఇస్తే మిమ్మల్ని ఇద్దరిని రోడ్డు మీద గుడ్డలిప్పి బట్టలూడదీసి తరిమి తరిమి కొడదాం అలాంటి సంస్కృతి మా చంద్రబాబు నాయుడు మాకు ఇవ్వలేదు మా లోకేష్ బాబు మాకు చెప్పలేదు. తస్మాత్ జాగ్రత్త అంబటి రాంబాబు జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకోండి.

# బీజేపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల సన్నాహక సమావేశం

- కాషాయజెండా ఎగురవేయడానికి ఇదే అనుకూల వాతావరణం
- మాజీ మంత్రి : ఇనుగాల పెద్దిరెడ్డి



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న.సిరిసిల్ల జిల్లా,వేములవాడ రాజన్న క్షేత్రంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజన్న క్షేత్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న పరిణామాలు కాషాయ జెండా ఎగరేయడానికి అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజన్న దర్శనం చేసుకున్న పవిత్ర క్షేత్రం కావడంతో పట్టణ ప్రజలు బీజేపీ బలపరిచిన అభ్యర్థులను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, జిల్లా అధ్యక్షులు గోపి ప్రతాప రామకృష్ణ, లింగంపల్లి శంకర్, సిరికొండ శ్రీనివాస్, బండ మల్లేశం, వైభవ్, బాలరాజు, కృష్ణస్వామి, సత్తయ్యతో పాటు 28 వార్డుల బీజేపీ బలపరిచిన అభ్యర్థులు, కార్యకర్తలు, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిజామాబాదు కాంగ్రెస్ లో పలువురు చేరిక



నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) ఈరోజు నిజామాబాదు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాల్కొండ నియోజకవర్గం భీమ్ గల్ మున్సిపాలిటికీ చెందిన 4వార్డు బీజేపీ పార్టీ నాయకులు హరీష్ వారితో పాటు దాదాపు 30 మంది నాయకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చూసి వివిధ పార్టీల నుండి నాయకులు చేరుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తుందని, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ ,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో భీమ్ గల్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరావేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భీమ్ గల్ మాజీ ఎంపీపీ సురేందర్ , బైండ్ల మహేష్ , మందుల కిరణ్ ,గంగాధర్ , హరీష్ , ప్రీతం , ప్రణయ్ , రాములు , గంగాధర్ , అశోక్ ,సురేష్ , మహేష్ , కిరణ్ , బాలయ్య , గంగన్న , బాల గంగాధర్ , సాయికిరణ్ గారు, నగేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశంలో మృతి చెందిన యువకుడి కుటుంబానికి యువకుల ఆర్థికసాయం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన మేకల ప్రవీణ్ అనే యువకుడు ఇటీవల విదేశంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన నేపథ్యంలో బోయినిపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు మానవత్వం చాటుతూ స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. తమకు తోచినంతగా సేకరించిన విరాళాలతో రూ.10 వేల మొత్తాన్ని సమకూర్చి, మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు యువకుల సేవాభావాన్ని అభినందించారు.

# అనంతపల్లిలో విద్యా సేవా కార్యక్రమానికి శ్రీకారం

**- గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు కొదవలేదు - సరైన మార్గదర్శనంతో విజయాలు సాధిస్తారు**

**- ఉన్నత విద్యావేత్త,న్యాయవాది : కన్నం సుదర్శన్ - గ్రామీణ విద్యార్థులకు అండగా నిలుస్తున్న సుదర్శన్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని అనంతపల్లి గ్రామానికి చెందిన ఉన్నత విద్యావేత్త, న్యాయవాది కన్నం సుదర్శన్ గ్రామ విద్యార్థుల కోసం ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత నెలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామంలోని 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ స్థాయి వరకు ఉన్న విద్యార్థులకు పోటీ పరీక్షలు, గురుకులాల ప్రవేశ పరీక్షలు, నవోదయ ఎంట్రన్స్ వంటి వివిధ పరీక్షలకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేసి, ప్రతి ఆదివారం ఉచిత కోచింగ్ అందిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం నుండి గ్రామంలోని విద్యార్థులకు ఉచిత శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ కోచింగ్‌కు గ్రామంలోని పలువురు విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్నం సుదర్శన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో ప్రతిభకు కొదవ లేదని, సరైన మార్గదర్శకం, అవకాశాలు లభిస్తే వారు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. పోటీ పరీక్షలు, గురుకులాలు, నవోదయ వంటి ప్రవేశ పరీక్షల్లో గ్రామాల విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ చదువు మానేయకూడదనే ఉద్దేశంతోనే ఉచితంగా స్టడీ మెటీరియల్, శిక్షణ అందిస్తున్నానని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూనే గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని హామీ ఇచ్చారు.

# గోగుల గుట్టలో వెలుగులోకి నంది విగ్రహాలు

## - భక్తి పరవశంలో గ్రామస్తులు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, మల్కాపూర్ గ్రామంలోని గోగుల గుట్ట పరిధిలో నంది రూపంలో ఉన్న విగ్రహ ప్రతిమలు వెలుగులోకి వచ్చాయి. ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కార్మికులు అక్కడ తవ్వకాలు చేస్తుండగా నంది విగ్రహాలతో పాటు శివునికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించాయి.ఈ విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని భక్తి పరవశంలో మునిగిపోయారు. ప్రత్యక్షమైన విగ్రహాలను దైవసంకేతంగా భావిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. అదే ప్రదేశంలో ఆలయ నిర్మాణం చేయాలనే ఉత్సాహాన్ని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు ఈ ఘటనను ఆధ్యాత్మికంగా విశేషమైనదిగా భావిస్తూ, ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నారు.

# గ్రామ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**- వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న 210 మంది**

**- పరీక్షలు - మందులు పంపిణీ**

**- జాగిర్యాల గ్రామ సర్పంచ్ : గడల ప్రసాద్**




భీంగల్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలంలోని జాగిర్యాల గ్రామంలో సర్పంచ్ గడల ప్రసాద్ ఆధ్వర్యంలో, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ పట్టణానికి చెందిన "అమర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్" వైద్య బృందం గ్రామానికి చేరుకొని ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసింది. డా. అమర్ బాబు, డా. సృజన నేతృత్వంలోని వైద్యులు రోజంతా సేవలు అందించగా, మొత్తం 210 మంది రోగులు వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడల ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి శిబిరాలు నిర్వహించడం అవసరమని అన్నారు.గ్రామ ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఇలాంటి వైద్య శిబిరాలు మున్ముందు కూడా నిర్వహిస్తామని అన్నారు. వైద్య సేవలు అందించిన వైద్య బృందానికి గ్రామపంచాయతీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేశ్వర్, వార్డు సభ్యులు సురేష్, సంజీవ్, గంగాధర్, గంగారెడ్డి, సుదర్శన్, రాజేందర్, కళ్యాణ్, రాజమల్లు, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు.

# బీఆర్ఎస్ దిష్టిబొమ్మ దహనం చేసిన యూత్ కాంగ్రెస్

**- ఫోన్ ట్యాపింగ్ వివాదంపై యూత్ కాంగ్రెస్ నిరసన**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి నిరసనగా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసుల నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించేందుకు బీఆర్ఎస్ నాయకులు దిష్టిబొమ్మల రాజకీయాలు చేస్తున్నారని న్యాత నవీన్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నిజాలను వెల్లడించాలని, లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, కోఆర్డినేటర్ భాస్కర్, పొన్నం ప్రశాంత్, మల్లారం రాజేందర్, మ్యాదరి జాన్, సమర్పన్, వంశి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి సేవలో యువ ఫౌండేషన్ నేతలు

**- శ్రీ లక్ష్మీనృసింహ స్వామి దివ్యాశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి**

**- యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు : గొడిశెల రాజశేఖర్ గౌడ్**

**- యువ ఫౌండేషన్ అధ్యక్షులు : గొడిశెల తిరుపతి గౌడ్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్నా సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, ఆనంతపల్లి గ్రామానికి చెందిన యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పోలీస్ కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్, యువ ఫౌండేషన్ అధ్యక్షులు గొడిశెల తిరుపతి గౌడ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండలం, నల్లగొండ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీ నృసింహస్వామి జాతరను పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, శ్రీలక్ష్మీ నృసింహస్వామి జాతరలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, యువత మంచి మార్గంలో నడిచి సమాజ సేవలో ముందుండాలని కోరుకున్నామని తెలిపారు. అనంతరం యువ ఫౌండేషన్ అధ్యక్షులు గొడిశెల తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడం తమ సంప్రదాయమని తెలిపారు. గ్రామ ప్రజలందరికీ శాంతి, ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

# కాజీపేటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**అడ్డుకున్న పోలీసులు ఇరువర్గాల మధ్య తోపులాట**



ఖాజీపేట్(ప్రశ్న న్యూస్) కెసిఆర్ పై అక్రమ సిట్ కేసు విచారణను నిరసిస్తూ కాజీపేట చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం సాయంత్రం దగ్ధం చేశారు. దిష్టిబొమ్మ దగ్ధంను స్థానిక సీఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకునే యత్నం చేశారు. దిష్టిబొమ్మ ను దగ్ధం చేయకుండా పోలీసులు అడ్డుకోవడంతో బీఆర్ఎస్ శ్రేణులు చౌరస్తా ప్రాంతంలో బోమ్మ పరుగులు తీశారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దిష్టి బొమ్మను దగ్ధం చేయడంతో పోలీసులు కాళ్ళతో తొక్కుతూ, మట్టి చల్లి మంటలు ఆరిపారు. కొంతసేపు ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. అంతకు ముందు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రహదారిపై నిరసన తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నార్లగిరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ పై సిట్ విచారణ పేరుతో వేధింపులకు గురి చేయడం సరి కాదన్నారు. రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలించిన మహా నేత పై సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని ఆయన మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు సుంచు కృష్ణ, మిట్టపల్లి రవీందర్, పాలడుగుల శివకుమార్, బెదిరికోట రంజిత్, బస్వ యాదగిరి, నయిం జుబేర్, అఫ్జల్, బిక్షపతి, మహమూద్, వినయ్, కోటి లింగం, రామస్వామి, పావని, మల్లేష్, బాచి, శ్రీనివాస్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది వికసిత భారత్ బడ్జెట్ : రాజు నేత



తార్నాక(ప్రశ్న న్యూస్) కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ అభివృద్ధికి సహకరిస్తుందని ఇది వికసిత భారత్ కు అనువైన బడ్జెట్ తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకులు ఎనుగంటి రాజునేత అన్నారు. ఈ బడ్జెట్ 140 కోట్ల మంది భారత ప్రజల శ్రేయస్సు కోసం అనేక కేటాయింపులు చేశారని 2047 విజన్ భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ఈ బడ్జెట్ సహకరిస్తుందని రాజు నేత తెలిపారు. యువతకు ఈ బడ్జెట్లో అనేక అవకాశాలతో పాటు రైల్వే బడ్జెట్ పెంపుతో పాటు ఈసారి గణనీయంగా తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపులు బడ్జెట్లో ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మూడు హై స్పీడ్ రైలు రానున్నాయని, 33 జిల్లాలలో కొత్తగా బాలికలకుహాస్టల్ నిర్మాణానికి బడ్జెట్లో నిధులు కేటాయించడం సంతోషకరమైన విషయమని రాజు నేత తెలిపారు. విదేశీ విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాయితీ శాతాన్ని ఐదు శాతం నుంచి 2 శాతానికి తగ్గించడం వల్ల విదేశీ విద్యను ప్రోత్సహించడం వల్ల తెలంగాణ విద్యార్థులకు కూడా లాభం జరుగుతుందని అన్నారు. యువతకు మహిళలకు రైతులకు అందరికీ ఉపయోగపడేలా బడ్జెట్ను రూపొందించిన కేంద్ర

# ప్రజల ఆశీర్వాదమే బలం - ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతా

**- 21 వ డివిజన్ కార్పోరేటర్ అభ్యర్థి : వారాల నర్సింగం**

**- గెలుపే లక్ష్యంగా కొనసాగుతున్న వారాల నర్సింగం ఎన్నికల ప్రచారం**



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులు వారాల నర్సింగం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ కార్పొరేటర్ బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డివిజన్‌లో గడప గడపకూ పర్యటిస్తూ ప్రజలను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా వారాల నర్సింగం మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా కార్పొరేటర్ బరిలో నిలిచానన్నారు.డివిజన్ ప్రజల ఆశీర్వాదంతో గెలిచి 21వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. డివిజన్‌లో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌళిక వసతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కార్పొరేటర్‌గా సేవలు అందిస్తానని, ప్రతి సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వయం ఉపాధి ప్రోత్సాహం కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.డివిజన్ ప్రజలతో నిత్యం మమేకమై వారి అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తూ పారదర్శక పాలన అందిస్తానని,అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతానని పేర్కొన్నారు. చివరగా రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని డివిజన్ ప్రజలను కోరారు.

# ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడుగా వడ్డేపల్లి కిషోర్

**- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ ( ప్రింట్ & ఎలక్ట్రానిక్ ) మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడు గా వడ్డేపల్లి కిషోర్ ఎన్నికయ్యారు.ఉప్పల్ లో సీనియర్ జర్నలిస్టులు కడారి బాలేశం , చంద్రమౌళి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన అధ్యక్షుడుగా వడ్డేపల్లి కిషోర్ , ప్రధాన కార్యదర్శి లుగా ఆనంద నర్సింహరెడ్డి , పెంబల్ల కుమార్, క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్‌గా కొలనుపాక చంద్రమౌళి , సలహాదారులుగా కడారి బాలేశం , మాటూరి శ్రీనివాస్ , మచ్చ శ్రీహరి , కంచు శ్రీనివాస్ , డి సురేష్ , పారెల్లి సాగర్, ప్రెస్ క్లబ్ అధికార ప్రతినిధిగా ధూపాటి సురేష్, గౌరవాధ్యక్షులుగా ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ గా పయ్యావుల సంతోష్ , డిప్యూటి జనరల్ సెక్రటరీగా సీసా నాగరాజు , ఉపాధ్యక్షులుగా బోడ ప్రవీణ్ , కందుకూరి ప్రశాంత్ , గోరుకంటి నరేందర్ , దొంతు స్టాలిన్ , కోశాధికారులు గా ఆర్ . యాదగిరి , సారా వెంకటేష్ గౌడ్ , ఆర్గనైజింగ్ కార్యదర్శి లుగా పి.తిరుమల్ రెడ్డి , కొయ్యేడి కరుణాకర్ , ఇడపాక సురేష్ , దొడ్డి శోభన్ , శ్రవణ్ ,డి. మౌలాలి, జాయింట్ సెక్రటరీ లుగా దత్రపు దేవా , బల్ల సూర్యం , ప్రవీణ్ , కె. జీవన్ గౌడ్ సాంస్కృతిక కార్యదర్శి లుగా పబ్బు కిరణ్ , ఉపేందర్ , షేక్ పాషా , ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా బి.వి.రాజు, విష్ణు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ వెంకట్ రెడ్డి , సోనిశ్రీ , ప్రసాద్ , చంద్రశేఖర్ , అరుణ్ , శ్రీకాంత్ , శ్రీధర్ , సిద్దు , జి.వెంకటేష్ , సి.చరేష్ , డి.శివ, డి . యం.మౌలాలి తదితరులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు గా వడ్డేపల్లి కిషోర్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యలను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే, యువ జర్నలిస్టులకు మార్గదర్శకత్వం అందిస్తూ మీడియా వృత్తికి గౌరవం తీసుకొచ్చేలా నూతన కమిటీ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ నూతన కమిటీ ఏర్పాటుతో ఉప్పల్ మీడియా వర్గాల్లో కొత్త ఉత్సాహం నెలకొందని, జర్నలిజం మరింత బలంగా ముందుకు సాగుతుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

# సూర్య 46కు క్రేజీ టైటిల్..

### లక్కీ భాస్కర్ డైరెక్టర్ ఏం ప్లాన్ చేస్తున్నాడో మరి..!



కోలీవుడ్ యాక్టర్ సూర్య లక్కీ భాస్కర్ ఫేం వెంకీ అట్లూరితో చేస్తున్న చిత్రం సూర్య 46. ఈ మూవీలో ప్రేమలు ఫేం మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట రౌండప్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇంకా టైటిల్ ఖరారు కానీ ఈ చిత్రానికి మేకర్స్ ఓ పేరు ఫైనల్ చేశారన్న వార్త ఆన్‌లైన్‌లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి విశ్వనాథం అండ్ సన్స్ (ఎఱంష్ట్రఝుఋఙుఎఝుఎ ఖఅఎ నాశీఅం) టైటిల్‌ను ఫిక్స్ చేశారని ఇన్‌సైడ్ టాక్. ఈ క్రేజీ టైటిల్ అఫీషియల్ అయితే ఇంతకీ సూర్యతో వెంకీ అట్లూరి ఎలాంటి కథను చూపించబోతున్నాడన్నది ఆసక్తికరంగా మారింది. అంతేకాదు ఈ మూవీని జులై 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారట. సూర్య కరుప్పు విడుదలైన తర్వాత ప్రమోషన్స్‌ను షురూ చేయనున్నారట. ఈ మూవీలో సీనియర్ యాక్టర్లు రాధికా శరత్ కుమార్, రవీనా టాండన్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో సూర్య పాత్ర గజినీలో సంజయ్ రామస్వామి లైన్‌లో సాగనుందని టాక్ నడుస్తోంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం 45 ఏండ్ల వ్యక్తికి 20 ఏండ్ల యువతికి మధ్య రిలేషన్ షిప్ నేపథ్యంలో ఉండబోతున్నట్టు సమాచారం. సూర్య 46 చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశి, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో సూర్య టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సూర్య మరోవైపు సుధాకొంగర డైరెక్షన్‌ల సూర్య 47లో నటిస్తున్నాడని తెలిసిందే.

# స్పీడు పెంచిన రామ్ పోతినేని ..

# ఒకేసారి రెండు ప్రాజెక్ట్స్ సెట్స్ పైకి..!



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తెలుగు సినీ పరిశ్రమలో తనదైన స్టైల్, డ్యాన్స్, ఎనర్జీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో. 2006లో విడుదలైన 'దేవదాసు' సినిమాతో హీరోగా పరిచయమైన రామ్ తొలి చిత్రంతోనే భారీ విజయాన్ని అందుకోవడంతో పాటు ఫిలింఫేర్ సౌత్ ఉత్తమ నూతన నటుడు అవార్డును సొంతం చేసుకున్నారు. కెరీర్ ప్రారంభంలో వరుస విజయాలతో దూసుకెళ్లిన ఆయనకు యువతలో ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఏర్పడింది. అయితే గత కొన్నేళ్లుగా రామ్ సినిమాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో వసూళ్లు రాకపోవడంతో సరైన బ్లాక్‌బస్టర్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల విడుదలైన 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమాకు మంచి రివ్యూలు వచ్చినప్పటికీ కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని నమోదు చేయలేకపోయింది. ఈ చిత్రానికి మహేష్ బాబు.పి దర్శకత్వం వహించగా కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించారు. ఈ ఫలితం రామ్‌ను మరింత జాగ్రత్తగా ఆలోచించేలా చేసినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే ఈసారి కెరీర్‌లో స్పీడ్ పెంచి వరుస ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు రావాలని ఆయన నిర్ణయించుకున్నారని సమాచారం. ప్రస్తుతం రామ్ ఆర్కా మీడియా వర్క్స్ బ్యానర్‌లో ఓ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సైన్ చేశారు. ఈ సినిమా ప్రీ--ప్రొడక్షన్ దశలో ఉండగానే మరో కొత్త కథకు కూడా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌ను ఓ కొత్త దర్శకుడు తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. రామ్ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా పక్కా మాస్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఈ కథ సిద్ధమైందని, ముఖ్యంగా కథలోని ప్రధాన పాయింట్ ఆయనను బాగా ఆకట్టుకోవడంతో వెంటనే ఓకే చెప్పారని సమాచారం. ఆసక్తికర విషయం ఏమిటంటే ఆర్కా మీడియా సినిమా ప్రారంభం కాకముందే ఈ కొత్త దర్శకుడి చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లాలన్న ఆలోచనలో రామ్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆ సినిమా ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే ఆర్కా మీడియా ప్రాజెక్ట్‌ను కూడా మొదలుపెట్టి రెండు సినిమాలను ప్యారలల్‌గా షూట్ చేయాలన్న వ్యూహంతో ముందుకు సాగుతున్నారని ఇండస్ట్రీ టాక్. ఒకవైపు అగ్ర నిర్మాణ సంస్థతో భారీ సినిమా చేస్తూనే మరోవైపు కొత్త టాలెంట్‌కు అవకాశం ఇవ్వడం ద్వారా తన కెరీర్‌కు కొత్త దిశ ఇవ్వాలని రామ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. హై వోల్టేజ్ యాక్షన్, మాస్ ఎలిమెంట్స్, కమర్షియల్ అప్పీల్ కలిగిన ఈ రెండు ప్రాజెక్టులు రామ్ కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌పైకి తీసుకువస్తాయని అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. మొత్తానికి సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న రామ్ ఈసారి పక్కా ప్లానింగ్‌తో ఇండస్ట్రీలో తన స్థానం మరింత బలపర్చుకునేందుకు సిద్ధమవుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

# కాలేజ్ స్టూడెంట్స్‌తో శ్రీలీల రచ్చ..

## పెళ్లాన్ని అడిగినట్టే అడిగారు...



'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన శ్రీలీల చాలా తక్కువ సమయంలోనే యూత్‌లో భారీ క్రేజ్ సంపాదించుకుంది. అందం, ఎనర్జిటిక్ డ్యాన్స్‌లు, చురుకైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె వరుస అవకాశాలను అందుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో పాటు యువ హీరోల సరసన కూడా నటిస్తూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల శ్రీలీల ఓ విద్యాసంస్థ కార్యక్రమంలో పాల్గొని మరోసారి వార్తల్లో నిలిచింది. పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైంది. విద్యార్థులతో కలిసి స్టేజ్‌పై డ్యాన్స్ చేస్తూ, వారితో సరదాగా ముచ్చటిస్తూ అందరినీ ఉత్సాహపరిచింది.తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఈ ప్రాంతానికి ఎప్పుడో వచ్చానని, మళ్లీ రావడం ఆనందంగా ఉందని తెలిపింది. చదువుతో పాటు లక్ష్యాలను కూడా స్పష్టంగా పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించింది. స్టేజ్‌పై మాట్లాడుతున్న సమయంలో విద్యార్థులు డ్యాన్స్ చేయమని కోరగా, శ్రీలీల సరదాగా స్పందించి అందరినీ నవ్వుల్లో ముంచెత్తింది. ఆమె చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ నెటిజన్లలో చర్చనీయాంశమయ్యాయి. అభిమానులు ఆమె హ్యూమర్ సెన్స్‌ను మెచ్చుకుంటున్నారు. అయితే తే డ్యాన్స్ చేయమని కింద ఉన్న అబ్బాయిలు గట్టిగా అరవడంతో శ్రీలీల స్పందిస్తూ.. "నిజంగా పెళ్ళాన్ని అడిగినట్లు అడిగారు.. డ్యాన్స్ చేద్దాం.. కమాన్" అని అనడంతో పిల్లలు డ్యాన్స్ వేసి చప్పట్లు కొట్టారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. కెరీర్ పరంగా చూస్తే శ్రీలీల కన్నడ చిత్రం 'కిస్' ద్వారా సినీ రంగ ప్రవేశం చేసి, తెలుగు ప్రేక్షకులకు 'పెళ్లి సందడి'తో పరిచయమైంది. 'ధమాకా' విజయంతో ఆమెకు భారీ గుర్తింపు వచ్చింది. అనంతరం పలువురు స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన విజయాన్ని సాధించకపోయినా, ఆమెకు వచ్చిన పాత్రలు మంచి పేరును తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఒక పెద్ద ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా ఎంపిక కావడం ఆమె కెరీర్‌కు కొత్త ఊపును ఇచ్చింది. తెలుగులో 'ఉస్తాద్ భగత్ సింగ్', హిందీలో కార్తీక్ ఆర్యన్‌తో ఒక చిత్రం చేస్తూ బిజీగా కొనసాగుతోంది

# మళ్లీ అత్త అయినందుకు సంతోషంగా ఉంది..

## సుస్మిత కొణిదెల ఎమోషనల్ కామెంట్స్



మెగాస్టార్ చిరంజీవి కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ -- ఉపాసన కొణిదెల దంపతులకు కవలలు జన్మించడంతో కుటుంబ సభ్యులతో పాటు అభిమానుల్లోనూ సంతోషాన్ని నింపింది. ఈ శుభవార్తను స్వయంగా చిరంజీవి సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. చిరంజీవి వెల్లడించిన వివరాల ప్రకారం తల్లి ఉపాసనతో పాటు ఇద్దరు శిశువులు పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారు. తమ కుటుంబంపై అభిమానులు, శ్రేయోభిలాషులు చూపిస్తున్న ప్రేమ, ఆశీర్వాదాలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వార్త బయటకు రావడంతో సినీ పరిశ్రమలోనూ, అభిమాన లోకంలోనూ ఆనందం వెల్లివిరిసింది. కొణిదెల కుటుంబానికి ఇది నిజంగా "డబుల్ బ్లెస్సింగ్"గా మారింది.రామ్ చరణ్ -- ఉపాసన దంపతుల కొత్త జీవితం సంతోషంగా, ఆరోగ్యంగా సాగాలని అభిమానులు, సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కొణిదెల కుటుంబంలో ఈ సంతోషకర వేడుక మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ క్రమంలో సుస్మిత కొణిదెల తన సోషల్ మీడియా ద్వారా సంతోషం వ్యక్తం చేసింది. 2026 సంవత్సరం మా ఫ్యామిలీకి మంచి బిగినింగ్. మళ్లీ అత్త అయినందుకు నాకు సంతోషంగా ఉంది.ఈ సారి రెట్టింపు ఆనందంతో పాటు ప్రేమ ప్రత్యేకమైనది. చరణ్, ఉప్సీలకి ప్రత్యేక శుభాకాంక్షలు అంటూ సుస్మిత తన సోషల్ మీడియా పోస్ట్‌లో రాసుకొచ్చింది. ఇక గత రాత్రి చిరంజీవి తన సోషల్ మీడియాలో తల్లి ఉపాసనతో పాటు ఇద్దరు పిల్లలు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని రాసుకొచ్చారు. తమ కుటుంబంపై అభిమానులు, శ్రేయోభిలాషులు చూపించిన ప్రేమ, ఆశీర్వాదాలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇక ఈ వార్త బయటకు రావడంతో సినీ పరిశ్రమతో పాటు అభిమాన లోకం ఆనందంలో మునిగి తేలుతుంది.ఇక ఇదిలా ఉంటే ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన మన శంకరవరప్రసాద్ గారు చిత్రం సూపర్ డూపర్ హిట్ అయింది.



# విజయ్ - రష్మిక జోడీ

# మళ్లీ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్...

### రాజస్థాన్‌లోపెళ్లికి భారీగా ఏర్పాట్లు

టాలీవుడ్‌లో యూత్ ఐకాన్‌గా గుర్తింపు పొందిన విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక జంట మరోసారి వార్తల్లో నిలిచింది. వీరిద్దరూ కలిసి నటించిన గీత గోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధించడమే కాకుండా ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను ఏర్పరచుకున్నాయి. ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీతో ఈ జంటకు యూత్‌లో విపరీతమైన క్రేజ్ వచ్చింది. ఇప్పటికే రెండు విజయవంతమైన చిత్రాల్లో కనిపించిన ఈ జంట మూడోసారి కూడా కలిసి నటిస్తుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రానికి 'రణబాలి' అనే టైటిల్‌ను ప్రకటించగా, విడుదలైన గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. యాక్షన్, ఎమోషన్ మేళవింపుగా ఈ సినిమా ఉండబోతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఇక వ్యక్తిగత జీవితానికి వస్తే విజయ్, రష్మికల డేటింగ్‌పై చాలా కాలంగా సోషల్ మీడియాలో పుకార్లు వినిపిస్తున్నాయి. పబ్లిక్ ఈవెంట్స్‌లో కలిసి కనిపించడం, ఒకే తరహా బ్యాక్‌గ్రౌండ్స్‌తో ఫోటోలు షేర్ చేయడం వంటి విషయాలు ఈ ఊహాగానాలకు బలం చేకూర్చాయి. అయితే ఈ వార్తలపై ఇద్దరూ ఎప్పుడూ స్పష్టమైన ప్రకటన చేయలేదు. తాజాగా వీరి పెళ్లిపై కూడా గాసిప్స్ వినిపిస్తున్నాయి. రాజస్థాన్‌లో వివాహ వేడుక జరుగుతుందన్న వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నప్పటికీ, అధికారికంగా ఎలాంటి ధృవీకరణ లేదు. సినీ వర్గాలు మాత్రం అధికారిక ప్రకటన వచ్చే వరకు ఈ వార్తలను పుకార్లుగానే చూడాలని సూచిస్తున్నాయి. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య వివాహ వేడుక జరగనుందని గాసిప్స్ వినిపిస్తుండగా, ఉదయ్‌పూర్ ప్యాలెస్‌లో ఏర్పాట్లకు సంబంధించి ఓ యువతి వీడియో షేర్ చేస్తూ విజయ్, రష్మిక పెళ్లి ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పగా.. ఈ వీడియో నెట్టింట్ వైరల్‌గా మారింది. ఈ వార్తలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కెరీర్ పరంగా ఇద్దరూ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. సినిమాల ద్వారా ప్రేక్షకులను అలరిస్తూనే, వ్యక్తిగత జీవితంపై వస్తున్న వార్తలతో కూడా ఈ జంట ఎప్పటికప్పుడు ట్రెండింగ్‌లో నిలుస్తోంది. కొత్త సినిమా విడుదల సమయానికి ఈ రూమర్స్‌కు క్లారిటీ వస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# 'అమరన్' దర్శకుడితో ధనుష్ కొత్త చిత్రం.. హీరోయిన్‌గా శ్రీలీల ఫిక్స్!

'అమరన్' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన దర్శకుడు రాజ్‌కుమార్ పెరియాసామి తన తర్వాతి చిత్రాన్ని ధనుష్‌తో తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ధనుష్ కెరీర్‌లో 55వ చిత్రంగా (ఖ55) వస్తున్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమాలో టాలీవుడ్ సెన్సేషనల్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా ఎంపికయ్యారు. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ 'వండర్‌బార్ ఫిల్మ్స్' శనివారం అధికారికంగా ప్రకటిస్తూ, ధనుష్ మరియు శ్రీలీల టీమ్ సభ్యులతో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.ఇప్పటికే శివకార్తికేయన్ సరసన 'పరాశక్తి' సినిమాతో కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల, ఇప్పుడు ఏకంగా ధనుష్ పక్కన నటించే గోల్డెన్ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం. రాజ్‌కుమార్ పెరియాసామి ఈ చిత్రంలో సమాజంలో కలిసిపోయి ఉండే కొందరు అజ్ఞాత వీరుల కథను చూపించబోతున్నారని సమాచారం. మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి ఈ చిత్రంలో ఒక కీలక పాత్ర పోషించనున్నట్లు వార్తలు వస్తుండగా, రీసెంట్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యాంకర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. 'అమరన్' లాంటి ఎమోషనల్ హిట్ తర్వాత రాజ్‌కుమార్ తెరకెక్కిస్తున్న యాక్షన్ డ్రామా కావడంతో, ఈ కొత్త కాంబినేషన్‌పై అటు కోలీవుడ్, ఇటు టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# బీసీలకు బలమైన భరోసా ఇస్తున్న
# నూతి శ్రీకాంత్ గౌడ్

- నూతి శ్రీకాంత్ స్పీచ్ తో కాంగ్రెస్‌లో పెరిగిన జోష్..
- అగ్ర నాయకుల చూపు శ్రీకాంత్ గౌడ్ వైపు..
- యువకుల్లో ఉత్సాహం నింపుతున్న శ్రీకాంత్ గౌడ్..
- భవిష్యత్తులో అసెంబ్లీలో అధ్యక్షా అనే అవకాశం..



సుందర్ కల్లూరి
(ప్రశ్న న్యూస్ బ్యూరో)



కాంగ్రెస్ పార్టీలో యువ నాయకత్వానికి కొత్త నిర్వచనం ఇస్తూ నూతి శ్రీకాంత్ గౌడ్ జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్నారు. ముఖ్యంగా బీసీ వర్గాలకు బలమైన భరోసా ఇస్తూ చేసిన ప్రసంగం పార్టీ శ్రేణుల్లోనే కాకుండా ప్రజల్లోనూ చర్చనీయాంశంగా మారింది.1982 మార్చి 3న హైదరాబాద్ అంబర్‌పేట్‌లో జన్మించిన శ్రీకాంత్ గౌడ్, అంబేద్కర్ యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. విద్యార్థి దశనుంచే కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పాల్గొని, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియాలో అనేక పదవులు చేపట్టారు.కాలేజీ అధ్యక్షుడు నుంచి గ్రేటర్ హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, టీపీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ వరకు ఎదగారు. 2024లో తెలంగాణ బీసీ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్‌గా నియమితులై, బీసీల అభివృద్ధికి అంకితభావం చూపారు.కులగణన పోరాటంలో కీలక పాత్ర పోషించి, బీసీలకు 23 నుంచి 42% రిజర్వేషన్లు సాధించారు. ప్రభుత్వ పథకాల్లో బీసీలకు పెద్ద పీట వేసి, వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తున్నారు.గురువు మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ నాయకత్వానికి శిష్యుడిగా ప్రజా సమస్యలపై గళమెత్తుతూ శ్రీకాంత్ గౌడ్ గుర్తింపు తెచ్చుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో పలు విభాగాల్లో పనిచేసిన అనుభవం, యువత శక్తి రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న ఆయన రాజకీయ ప్రస్థానం ప్రత్యేక ఆకర్షణగా మారింది.నూతి శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ రాజకీయాల్లో అసలైన సేవాభిమాని, బీసీ సమాజానికి అమితమైన ఆకాంక్ష.ఇటీవల జరిగిన పలు బిసి సమావేశాల్లో శ్రీకాంత్ గౌడ్ ఇచ్చిన స్పీచ్‌తో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ లో కొత్త జోష్ రావడంతో పెద్ద నాయకుల చూపు శ్రీకాంత్ వైపు పడింది. బీసీ వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, యువతకు అవకాశాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు యువకుల్లో మంచి ఉత్సాహం నింపాయి. "రాజకీయాలు పదవుల కోసం కాదు, ప్రజల కోసం" అనే తత్వాన్ని ఆయన స్పష్టంగా ప్రతిపాదించారు.పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు కుడి భుజంగా నిలుస్తూ, సంస్థాగత బలోపేతంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. శ్రీకాంత్ గౌడ్ నిత్యం కేడర్‌తో ఏమేకమవుతూ, గ్రౌండ్ లెవల్‌లో పార్టీని బలోపేతం చేయడంలో ముందున్నారు. నూతి శ్రీకాంత్ గౌడ్ అనేది ఒక పేరు కాదు ప్రజలకు ఒక ఆశ, సేవచేయడం కాదు, అది నా బాధ్యత అంటారాయన. భవిష్యత్ లో మంచి కాంగ్రెస్ నాయకత్వానికి నూతి శ్రీకాంత్ గౌడ్ స్పష్టమైన సంకేతంగా నిలిచారు. నేటి యువత, బీసీలు, పార్టీ కార్యకర్తల మద్దతుతో ఆయన రాజకీయ గ్రాఫ్ వేగంగా పెరుగుతోంది. ప్రస్తుత రాజకీయ పరిణామాలను క్షుణ్ణంగా గమనిస్తే, భవిష్యత్తులో శ్రీకాంత్ గౌడ్ ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అధ్యక్షా అనే అవకాశాలు బలంగా ఉన్నాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# అధికార లాంఛనాలతో
# ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య అంత్యక్రియలు

- శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, పోచారం, ఎక్సైజ్ శాఖ కార్యదర్శి, కలెక్టర్, సీ.పీ





**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ కానిస్టేబుల్ కుమారి గాజుల సౌమ్య(24) అంత్యక్రియలను ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార లాంఛనాలతో ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన సౌమ్య పార్థివదేహం ఆదివారం సాయంత్రం 4.00 గంటల సమయానికి ఆమె స్వస్థలమైన నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రానికి చేరుకుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఖురేషి, డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సౌమ్య మృత దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా కల్పించారు. విధి నిర్వహణలో సౌమ్య కనబర్చిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమని శ్లాఘించారు. ఎంతో భవిష్యత్తు కలిగిన సౌమ్య చిన్న వయసులో అసువులు బాసిందని, ఈ సంఘటన యావత్ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. వీర మరణం పొందిన సౌమ్య బలిదానం వృధా కానివ్వమని, ఆమె మృతికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్ గ్రేషియా అందించడంతో పాటు, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుందని ప్రకటించారు. అదేవిధంగా ఆమె కుటుంబానికి పూర్తి జీతభత్యాలతో కూడిన పెన్షన్ అందిస్తామన్నారు. భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని, ఎక్సైజ్ సిబ్బందికి కూడా ఆయుధాలు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. విధి నిర్వహణలో ఉన్న వారిపై భవిష్యత్తులో ఎవరు కూడా ఈ తరహా దాడులు చేసేందుకు భయపడేలా అవసరమైతే మరింత కఠిన చట్టాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.

యువతను నిర్వీర్యం చేసే గంజాయి వంటి మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను రాష్ట్ర పొలిమేరల వరకు తరిమికొట్టేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, ఇందులో భాగంగానే గంజాయి స్మగ్లర్లను పట్టుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం ఆవేదన కలిగించిందని అన్నారు. కాగా, పోలీసు లాంఛనాలతో సౌమ్యకు తుది వీడ్కోలు పలుకగా, ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు సౌమ్య అమర్ హై అని దారి పొడుగునా నినాదాలు చేస్తూ విషణ్ణవదనాలతో అంతిమ యాత్రలో పాల్గొన్నారు. సౌమ్య మృతితో మోస్రా గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్
# మనోహర్ సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలి

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) నిజాయితీపరుడైన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మనోహర్ సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలని సీనియర్ ప్రొఫెసర్ కె.చక్రధర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కోఠిలోని బి.సి.సాధికారత సంస్థ (బి సి సి ఈ) భవన్ లో యూనివర్సిటీ టీచర్స్ ౘ డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ (డి ఏ టి ఏ) వారు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డి ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు ప్రో. మోహినుద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 47మంది యూనివర్సిటీ టీచర్సుకు సిఎఎస్ క్రింద రావలసిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో నెలకొన్న మొత్తం ఖాళీల భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్ ను విడుదల చేయాలని, ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్న యూనివర్సిటీ వీసీలను తొలగించాలన్నారు. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు నాణ్యమైన విద్యను అందించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న టీచింగ్ -నాన్ టీచింగ్ సిబ్బందికి యు.జి.సి. నియమ నిబంధనల ప్రకారం జీతభత్యాలు అందడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ప్రొఫెసర్ కె.ఎస్ చక్రధర్ మాట్లాడుతూ, ఒక టీచర్ గా ఉన్న వీ.సి నియంతగా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రంగా ఖండించారు. ఈ చర్య ప్రజాస్వామికంగా, అన్యాయంగా అభివర్ణించారు. ప్రజాస్వామిక వాదులందరూ దీన్ని ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ వెంకట్ దాస్ మాట్లాడుతూ, ప్రొఫెసర్లను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం యూనివర్సిటీల పరువు తీస్తున్నారంటూ, సస్పెన్షన్ అక్రమం ఏకపక్షపాతమైనదని మండిపడ్డారు. మనోహర్ సస్పెన్షన్ తర్వాత రాష్టంలో ఉన్న యూనివర్సిటీలన్ని స్పందించాయని, విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. యూనివర్సిటీలలో నెలకొన్న మొత్తం ఖాళీల భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్ ను విడుదల చేయాలని, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మనోహర్ సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ ప్రొఫెసర్ వెంకట్ దాస్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ శ్రీనివాసులు మాట్లాడుతూతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్టాల్లో యూనివర్సిటీల పరిస్థితి దయనియమైన స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ చరిత్రలోనే టీచర్స్ అసోసియేషన్ కు అధ్యక్షుడి హోదాలో పనిచేసిన ప్రొఫెసర్ ని సస్పెండ్ చేసిన దాఖలాలు ఏ రాష్టంలో లేవన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా యూనివర్సిటీ యొక్క పోరాట స్పూర్తిని గుర్తుచేశారు. ప్రభుత్వానికి చాలా విషయాల్లో చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. యూనివర్సిటిల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం, ప్రొఫెసర్లను రక్షించుకోవడం విద్యార్థులతో పాటు ప్రజలపై కూడా బాధ్యత అని గుర్తుచేస్తూ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మనోహర్ సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రో.కే.శ్రీనివాసులు, ప్రో. అన్వర్ ఖాన్, ప్రో. కే. వై. రత్నం, ప్రో. వెంకటదాసు, వొలిగి ప్రభాకర్, ప్రో.ఎం.నరసయ్య, ప్రో. ఎం స్వామి దాసు, ఓయూ ప్రొఫెసర్లు.రామచందర్, మాధురి శశికళ, గన్నారపు సరోజ తదితరులు పాల్గొన్నారు.




# ఎల్లంపేటలో పోలీసుల భారీ బంధవస్తు

- జోనల్ ఫోర్స్ తో వాహనాల తనిఖీలు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో జోనల్ ఫోర్సుతో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు ప్రజల్లో విశ్వాసం కలిగించడానికి మేడ్చల్ పోలీసులతో పాటు దుండిగల్ పోలీసులతో కలిసి కవత్తును నిర్వ ముఖ్యంగా శాంతి భద్రతలను కాపాడడానికి తీవ్రమైన బందోబస్తు నివారణ చర్యలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్లంపేట గ్రామంలో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానస్పద కదలికలను పర్యవేక్షించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సీఐ సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, దుండిగల్ పోలీసులు పాల్గొన్నారు.

## అంబటి దిగజారుడు వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలి తప్ప, వ్యక్తిగత దూషణలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వంటి పదవిలో ఉన్న నాయకులపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని, అలాంటి వ్యాఖ్యలను ప్రజలు అసహ్యించుకుంటారని అన్నారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమని, వాటిని వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి నాయకుడు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని, లేకపోతే ప్రజల నుంచి తీవ్ర ప్రతిస్పందన తప్పదని హెచ్చరించారు. అలాగే వైసీపీ పార్టీ తమ నాయకుల వ్యాఖ్యలపై బాధ్యత వహించాలని, అవసరమైతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- కాంగ్రెస్ పార్టీ బోయినిపల్లి మండల నాయకులు : ఐల శివరాం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని బోయినిపల్లి మండల నాయకులు ఐల శివరాం విమర్శించారు. రాష్ట్ర అవసరాలపై పలుమార్లు విన్నవించినప్పటికీ కేటాయింపులు లేకపోవడం బాధాకరమన్నారు.రీజనల్ రింగ్ రోడ్,మూసీ అభివృద్ధి వంటి కీలక ప్రాజెక్టులకు నిధులు మంజూరు కాలేదని తెలిపారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేలా ఉండి, సామాన్యులకు ప్రయోజనం లేకుండా ఉందన్నారు.బయోఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ముందున్న తెలంగాణకు ప్రస్తావన లేకపోవడం, క్రీడారంగానికీ నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు.తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలు ఉన్నప్పటికీ రాష్ట్రాన్ని విస్మరించారని శివరాం ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎన్ని కుట్రలు చేసినా తలొగ్గేది లేదు..
## తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజం

కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తున్నదని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. 160 సీఆర్‌పీసీ నోటీసులను తుంగలో తొక్కేలా పోలీసులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ సర్కార్ డ్రామాలు ఆడుతోందని తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. బీఆర్ఎస్‌పై కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా తలొగ్గేది లేదని.. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి నల్ల బ్యాడ్జీలు, నల్లజెండాలతో బైక్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి విమర్శించారు. కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సిట్ నోటీసులు, విచారణ అంతా డ్రామా అని అన్నారు. కేసులో పసలేకనే రెండేళ్లుగా సాగదీస్తున్నారని విమర్శించారు.

## బలూచిస్తాన్‌లో 92 మంది మిలిటెంట్లు హతం



న్యూఢిల్లీ: బలూచిస్తాన్‌లో దాడులకు పాల్పడుతున్న మిలిటెంట్లను పాకిస్థాన్ మిలిటరీ ఏరివేస్తున్నది. ఈ నేపథ్యంలో భాగంగా చేపట్టిన ఆపరేషన్‌లో 92 మంది బలూచిస్తానీ మిలిటెంట్లను హతమార్చినట్లు పాకిస్థాన్ మిలిటరీ పేర్కొన్నది. ఈ ఆపరేషన్‌లో 15 మంది సెక్యూర్టీ సిబ్బంది, 18 మంది సాధారణ పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు మిలిటరీ వెల్లడించింది. దాడులకు తామే పాల్పడుతున్న గతంలో బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించుకున్నది. డజన్ల సంఖ్యలో సైనికుల్ని చంపినట్లు ఆ సంస్థ ప్రకటించింది. అయితే బలూచిస్తాన్‌లో రెబల్స్, మిలిటరీ మధ్య తీవ్ర స్థాయిలో ఫైరింగ్ జరుగుతున్నది. బలూచిస్తాన్ ప్రావిన్సు రాజధాని క్వెట్టాతో పాటు సమీప నగరాల్లో జరుగుతున్న దాడులకు మిలిటెంట్లే కారణమని పాకిస్థాన్ మిలిటరీ ఆరోపించింది. బలోచిస్తాన్ బోర్డర్ సమీపంలో క్లియరెన్స్ ఆపరేషన్ చేపట్టామని, విజయవంతంగా రెబల్స్ ప్రణాళికలను దెబ్బతీసినట్లు పాక్ మిలిటరీ పేర్కొన్నది. క్వెట్టాలో కీలకమైన బిల్డింగ్‌లు, రోడ్లను సీజ్ చేశారు. మొబైల్ ఫోన్ సర్వీసులను నిలిపివేశారు. ఆపరేషన్ సమయంలో రైళ్ల రాకపోకలను కూడా ఆపేశారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు తమ పోరాటం ఆగదు అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అన్నారు.

# బోయిన్ పల్లి మార్కెట్లో బంద్‌పై సర్వత్రా విమర్శలు







కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచింది అంటూ భుజాలు ఎగురవేసే పాలకులు,అధికారులు లేకపోలేదు.రాష్ట్రంలో ఉన్న అరవై నాలుగు శాఖల్లో కీలకమైనది"వ్యవసాయ శాఖ"ఈ విభాగంలో కనిపియ్యనీ గమ్మత్తైన విషయాలు కోకొల్లలుగా కనిపిస్తాయి.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న "162"మార్కెట్ యార్డుల్లో చాలా ముఖ్యమైనదే కాకుండా ఆసియాలోనే అతిపెద్ద పేరు మోసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్.దీన్నీ వార్షిక ఆదాయం సుమారు "15"కోట్లు పై చిలుకు. అలాగే వివిధ రాష్ట్రాల్లో నుంచి రకరకాల కూరగాయలు బోయిన్ పల్లి మార్కెట్ కి దిగుమతి అవుతున్నాయని, సగటున రోజుకు "25"వేల టన్నుల కూరగాయలు దిగుమతిఅవుతున్నాయాంటే చిన్న విషయం కాదు. బోయిన్ పల్లి మార్కెట్లో, మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు జారీ చేసిన లైసెన్స్ లు సుమారు "175".తరువాత మరో "44" లైసెన్స్ లు(సోల్ట్ ప్రొపర్టర్) జారీ చేశారు. అదిగాక డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ విస్తీర్ణం సుమారు "23 ఎకరాల 13 గుంటలు.ప్రతి నెల కొకసారి అమావాస్య ముందు రోజు"డబుల్ మార్కెట్ "తో అధికారుల బాధలు వర్ణనాతీతం.కాలు పెట్టే స్థలం లేక,అడుగు ముందుకు వేయ్యలేని వాహనాలు ఉక్కిరిబిక్కిరితో ఖరీదు దారులు,సగటున రోజుకు ఇరవై ఐదు వేల మంది రాకపోకలు సాగిస్తున్న మార్కెట్ కి ఆరోజు మాత్రం సుమారు ముప్పై వేల మంది రాకపోకలు జరుగుతాయంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు!ఇంత పెద్ద మార్కెట్ కి గతంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ"మనీకీ బాత్ "లో తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద మార్కెట్ బోయిన్ పల్లి మార్కెట్ అంటూ కితాబు ఇచ్చారు.అదిగాక దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటి సారి"బయో గ్యాస్ "కేంద్రాన్ని ఏర్పాటు చేశారు అధికారులు. ఇంత పెద్ద పేరు ఉన్న మార్కెట్ కి చిన్న చిన్న పొరపాట్ల శాపంగా మారుతున్నాయి.అవి మాటల్లో చెప్పాలంటే భాగవతం మే కావాల్సింది.




### సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్నీ తప్పు పడుతున్న వర్తకులు..

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో గత కొన్నేళ్లుగా ఓ ఆనవాయితి ఉంది.అది ఏమిటంటే బోయిన్ పల్లి మార్కెట్లో ఏ కమీషన్ దారుడు చనిపోతే ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మార్కెట్ సెలవు ప్రకటిస్తారు సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్.ఇది ఆనవాయితి,కానీ సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ 1978 లో ఏర్పాటు అయ్యింది.అప్పటి నుంచే కాదు,దాని కన్న ముందు నుంచి ఈ ఆనవాయితీ అమల్లో ఉంది. అయితే తనతో వ్యాపార సముదాయాలు నిర్వహించే సదురు కమీషన్ ఏజెంట్ మరణిస్తే మార్కెట్ సెక్రటరీ, కమిటీ చైర్మన్ కి లిఖితపూర్వకంగా లేఖ అందజేసి అనుమతులు తీసుకుని సెలవు ప్రకటిస్తారు. తదనంతరం ఇదే విషయాన్ని అసోసియేషన్ లో విషయం వెల్లడిస్తారు.ఇదే ఆనవాయితి,కానీ ప్రస్తుతం సమాజంలో పలు మార్లు చోటు చేసుకుంటున్న పరిణామాలు ఏమిటో అందరికీ తెలిసిందే! బోయిన్ పల్లి మార్కెట్లో ఎవరైనా అర్థాంతరంగా తనువు చాలిస్తే వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడానికి అసోసియేషన్ పెద్దలు ముందస్తుగా మార్కెట్ కమిటీ చైర్మన్,సెక్రటరీ కి ఐదు రోజు ముందు సమాచారం ఇచ్చి, కమీషన్ ఏజెంట్లకు వర్తమానం పంపుతారు.ఇది గత కొన్నేళ్లుగా జరుగుతున్న ప్రక్రియ.కానీ మారుతున్న జీవనశైలి బట్టి అందరూ మారాలి.అదే సమాజం పోకడ.కానీ ఇదంతా పక్కనబెడితే సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ పెద్దలు షరామామూలే అన్నట్లు వ్యవహరిస్తున్నారు.దీన్నీ పలువురు సభ్యులు అసోసియేషన్ దృష్టికి తీసుకురాకుండా లొలోనమధనపడుతున్నారు. కాలం చెల్లిన సమయానికి, ప్రస్తుతం ఉన్న సమాజ పోకడకు అసోసియేషన్ వ్యవహరిస్తే బాగుంటుందని పలువురు భావిస్తున్నారు.

### అసోసియేషన్ పెద్దల చిత్త శుద్ధికే పరీక్ష..

సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ పెద్దలు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో ఎవ్వరైనా కమీషన్ ఏజెంట్ చనిపోతే మార్కెట్ కమిటీ చైర్మన్,సెక్రటరీ కి ఐదు రోజుల ముందు సమాచారం ఇచ్చి మార్కెట్ బంద్ ప్రకటిస్తారు. ఇది గత కొన్నేళ్లుగా జరుగుతున్న ఆనవాయితి.కానీ ప్రస్తుతం మాత్రం బోయిన్ పల్లి మార్కెట్లో ఎవ్వరైనా చనిపోతే మార్కెట్ కమిటీ పెద్దలు చనిపోయిన కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి భవిష్యత్తులో మార్కెట్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే మేము ఉన్నాము అనే భరోసా ఇస్తాం అంటే చూపు మేర ఎవ్వరూ కానీ రావట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అసోసియేషన్ పెద్దలు.ఇదే అనువుగా పలువురు తీర్థ యాత్రలకు, మరికొందరు సొంత పనులు చక్కపెడుతున్నారు.అసలు కాలం చేసిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించాల్సిన ప్రముఖులు జాడే లేదు! అలాంటప్పుడు "సెలవు"ప్రకటించి వ్యాపారానికి అడ్డుకట్ట వేసి ఇబ్బందులు సృష్టిస్తుంది ఎవరు ? అలాగే సమస్యలు సృష్టిస్తు మార్కెటింగ్ శాఖకు ఆదాయానికి గండి కొడుతుంది ఎవరు.? ఈ దిశగా అగ్రికల్చర్ డైరెక్టర్ ఎందుకు ఆలోచించడం లేదు? ఇప్పటికైనా కమీషన్ ఏజెంట్లు,అధికారులు కలిసి ఓ నిర్ణయానికి వస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.అలాగే ఉదాహరణకు సంవత్సరం ఐదు మంది చనిపోయారని అనుకుంటే సుమారు మార్కెటింగ్ డిపార్ట్మెంట్ కు లక్షల్లో నష్టం వాటిల్లితుంది.అలాగేకొంతమంది సభ్యులు అసోసియేషన్ కి కమీషన్ ఏజెంట్లు చనిపోయిన విషయం చెప్పట్లేదు.మరికొందరూ వర్తమానం పంపట్లేదు. అసోసియేషన్ దృష్టికి వచ్చిందాన్నే పరిగణనలోకి తీసుకుని సెలవు ప్రకటిస్తున్నారు.మిగిలినవి వదిలేస్తున్నారు.ఇప్పటికైనా కమీషన్ ఏజెంట్లు,అధికారులు,కమిటీ కలిసి "త్రీ సభ్య కమిటీ" గాఏర్పడి ఇతరులకు ఇబ్బందులు తలెత్తకుండా, ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా వ్యవహిరిస్తే బాగుంటుందని నిపుణులు సూచిస్తున్నారు.అలాగే కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారి సెక్రటరీ వేంకటేశం ఒక్కసారి ఆలోచిస్తే సత్ఫలితాలు వస్తాయని కమీషన్ ఏజెంట్లు వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

### ఏడాదికి "30"లక్షలు నష్టం..

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో వివిధ కారణాల వల్ల బంద్‌కి అసోసియేషన్ పిలుపు నిస్తే ఏటా ప్రభుత్వానికి ముప్పై లక్షల రూపాయలు నష్టం వాటిల్లుతుందని నిపుణులు చెబుతున్నారు. మానవత దృక్పధంతో చనిపోయిన వారికి నివాళులు అర్పించిడం మన బాధ్యత,అలాగే కాలం చేసిన వ్యక్తి కుటుంబానికి మేము ఉన్నాము అంటూ భరోసా ఇవ్వాలి,కానీ ఇదే ముసుగులో సెలవ ప్రకటించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించ కుండా సొంత వ్యవహారాలను చక్కబెడుతున్నారు కమీషన్ ఏజెంట్లు.ఈ నేపథ్యంలో గత పది రోజుల క్రితం బి:17 బద్రప్ప అనే వ్యక్తి చనిపోయిన విషయం విదితమే!కానీ అసోసియేషన్ పెద్దలు మాత్రం మార్కెట్ కమిటీ చైర్మన్,గత సెక్రటరీ కి సదరు కమీషన్ ఏజెంట్ కాలం చేశారని లేఖలో పేర్కొన్నారు.అనంతరం అసోసియేషన్ గ్రూప్ లో వర్తమానం పంపినా కూడా స్పందించని సదరు లైసెన్స్ దారులు.చేసేది ఏమి లేక మౌనం పాటించారు సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ చంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు మిర్యాల శ్రీనివాస్.కానీ అసోసియేషన్ వైఫల్యం ఏమిటంటే చనిపోయిన సదరు కమీషన్ ఏజెంట్ (బల్జ సమాజికం)వారి సాంప్రదాయం ప్రకారం ఐదో రోజే అన్ని కార్యక్రమాలు పూర్తి చెస్తారు.ఆ విషయం తేలియక అసోసియేషన్ పెద్దలు మాత్రం పదవ రోజు సెలవ ప్రకటించడం,అదిగాక వారి కుటుంబ సభ్యులను పరామర్శించకపోవడం, ఎవ్వరి పనిలో వారు బిజీ కావడం,ఇన్ని కారణాలు ఉన్నప్పుడు సెలవు ఎందుకు ప్రకటించడం అని పలువురు కమీషన్ ఏజెంట్లు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం పై మార్కెట్ అధికారులు మాత్రం మల్లగుల్లాలు పడుతున్నారు.ఒకవేళ ఎవ్వరైనా చనిపోతే వారికి ప్రగాఢ సానుభూతి తెలిపాలి. కానీ ఆనవాయితినీ అడ్డం పెట్టుకొని వ్యాపారానికి తెర దింపడం సరైన విధానం కాదంటున్నారు విశ్లేషకులు.

## నేరపూరిత రాజకీయాలే వైసీపీ సంస్కృతి

**- తాము అధికారంలోకి వచ్చాక చట్టబద్ధ పాలన నెలకొల్పామని వెల్లడి**



అమరావతి (ప్రశ్న న్యూస్) వైసీపీ రాజకీయాలు నేరమయం అయ్యాయని, వారి పాలనకు అరాచకమే నమూనాగా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. 2024లో తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలనను తిరిగి నెలకొల్పామని ఆయన స్పష్టం చేశారు. నేరపూరిత రాజకీయాలే వైసీపీ సంస్కృతి అని ప్రజా సాధికారత, ప్రజాసేవ తమ ప్రభుత్వ సంస్కృతి అని ఆయన పేర్కొన్నారు. గతంలో వారు ధ్వంసం చేసిన ప్రతీదాన్నీ తమ ప్రభుత్వం తిరిగి నిర్మిస్తుండటాన్ని చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని చంద్రబాబు అన్నారు. వారి తప్పులు రోజురోజుకు బయటపడుతుండటంతో, నిరాశ, నిస్పృహలకు లోనై ప్రతిపక్షంలో ఉన్నా కూడా దూషణలకు దిగుతున్నారని ఆరోపించారు. అయితే, చట్టం అత్యున్నతమైనదని, తాము నెలకొల్పిన శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని చంద్రబాబు తేల్చిచెప్పారు. చట్టాన్ని, నియమాలను ఉల్లంఘించడానికి ఎవరినీ అనుమతించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## 'సిట్'కు కొత్త అర్థం చెప్పిన హరీశ్ రావు

**- సిట్ ఒక "సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్" అంటూ ఎద్దేవా**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది 'సిట్' కాదని, 'సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్' అని ఆయన కొత్త అర్థం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల నుంచి ఫోన్‌లో ఏది చెబితే, పోలీసులు ఇక్కడ అదే పాటిస్తున్నారని ఆరోపించారు. సిట్ స్వతంత్రంగా పనిచేయడం లేదని, సీఎం కార్యాలయం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారమే నడుచుకుంటోందని, "సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్" అన్నట్లుగా వారి వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో పరాకాష్ఠ అని హరీశ్ రావు అభివర్ణించారు. ఈ నోటీసుల వెనుక చట్టం లేదని, కేవలం సీఎం రేవంత్ రెడ్డి అహంకారం, రాజకీయ ప్రతీకారం మాత్రమే ఉన్నాయని ధ్వజమెత్తారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన నేతకు కనీస మర్యాద ఇవ్వకుండా, ఆయన నివాసం ఎక్కడ ఉందో రాష్ట్రమంతటికీ తెలిసినా, నందినగర్‌లోని ఇంటి గోడకు నోటీసులు అంటించడం కాంగ్రెస్ ప్రభుత్వ చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. పాలన చేతకాక, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజా సమస్యలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే ఈ సిట్ డ్రామా ఆడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. వరుస కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు, మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చరిత్రను సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# సోషల్ మీడియా వార్



- వాట్సప్ గ్రూపుల్లో పార్టీల రాజకీయ చర్చలు
- ఎవరి వర్గానికి వారు మద్దతుగా పోస్టులు
- ఓటర్లను ప్రసన్నం చేసుకునేలా సోషల్ మీడియాలో ప్రచారాలు
- సోషల్ మీడియాలో జోరందుకున్న ఎన్నికల ప్రచారం




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మున్సిపల్ ఎన్నికల వేళ సోషల్ వార్ మొదలైంది. సామాజిక మాధ్యమం వేదికగా పురపాలక పోరు రసవత్తరంగా మారుతుంది. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా పోస్టులు, కామెంట్లు ప్రత్యక్షమవుతున్నాయి. పురపాలక ఎన్నికల నేపథ్యంలో వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా గ్రూపుల్లో పార్టీ శ్రేణులు, అభ్యర్థుల అనుచరులు యాక్టివ్ అయ్యారు. పార్టీలు, అభ్యర్థుల తరపున కార్యకర్తలు, అనుచరులు రాజకీయ పోస్టులతో మద్దతు పొందే ప్రయత్నం చేస్తున్నారు.

### చర్చలకు వేదికలుగా...

పురపాలక ఎన్నికల వేళ వాట్సప్ గ్రూపులు రాజకీయ చర్చలకు వేదికలుగా మారుతున్నాయి. పార్టీలకు సంబంధించిన వివిధ గ్రూపులతో పాటు గ్రామాలు, కుల సంఘాలు, యువజన సంఘాల పేర్లతో ఉన్న గ్రూపుల్లో ఎక్కడ చూసినా ఎన్నికలకు సంబంధించిన చర్చలు, పోస్టులే దర్శనమిస్తున్నాయి. నామినేషన్లు వేసిన, బరిలో ఉండబోతున్న అభ్యర్థులకు అనుకూలంగా, వ్యతిరేకంగా ఎవరికి వారు పోస్టులు పెడుతూ హీట్ పెంచుతున్నారు. పార్టీల మద్దతు ఆశించి బంగపడ్డవారు, వారి అనుచరులు పార్టీని, నేతలను విమర్శిస్తూ పోస్టులు పెడుతున్నారు.

### ఓటర్లను ప్రసన్నం చేసుకునేలా..

పురపాలక ఎన్నికల్లో గెలిచేందుకు అభ్యర్థులు సోషల్ మీడియాను ఒక అస్త్రంగా మలుచుకోవాలని భావిస్తున్నారు. పురపాలక సంఘం పరిధిలో ఉన్న ఓటర్లలో పెద్దవారితో పాటు మహిళలు, యువకులు, యువతులకు మొబైల్ ఫోన్లు ఉన్నాయి. మొబైల్ ఫోన్లు ఉన్న ప్రతి ఒక్కరూ గ్రామ, యూత్ వంటి వాట్సాప్, ఫేస్బుక్ గ్రూపుల్లో ఉంటారు. సోషల్ మీడియాలో అనుకూలమైన పోస్టులు పెట్టడం ద్వారా ఓటర్లను కొంత మేర ప్రసన్నం చేసుకోవచ్చునే ఆలోచన అభ్యర్థుల్లో ఏర్పడుతోంది. దీనికోసం తమకు అనుకూలంగా పోస్టర్లు, కరపత్రాలు ముద్రించడం, పాటలు పాడించుకోవడం వంటి వాటిపై దృష్టి పెడుతున్నారు. వీటిని సోషల్ మీడియా ద్వారా నేరుగా ఓటర్ల వద్దకు చేర్చవచ్చని అభిప్రాయపడుతున్నారు.

### జోరందుకున్న ఎన్నికల ప్రచారం..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి పురపాలక సంఘం పరిధిలో ఎన్నికల జోరు ఊపందుకుంది. మూడు పురపాలక సంఘాలలో ఎన్నికలు జరుగుతుండగా, ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం ఊపందుకుంది. సోషల్ మీడియా వేదికగా ఓ వైపు ఆయా రాజకీయ పార్టీల శ్రేణులు పోస్టులు పెడుతుండగా మరోవైపు రాజకీయాలకు దూరంగా ఉండే కొందరు యువకులు ఇతరులు పెడుతున్న పోస్టులు ఆలోచింపజేసేలా ఉంటున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి గతాన్ని, భవిష్యత్తులో చేయబోయే మంచిని చూసి ఓ టేయాలంటూ చేసే సూచనలు ఆకట్టుకుంటున్నాయి.

## బడ్జెట్ లో క్యాన్సర్ బాధితులకు భారీ ఉపశమనం

**- ప్రాణరక్షక మందులకు పన్ను తగ్గింపు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే మందులపై పన్ను భారం తగ్గిస్తున్నట్లు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. 17 రకాల ప్రాణ రక్షక క్యాన్సర్ మందులపై ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీని పూర్తిగా మినహాయిస్తున్నట్లు తెలిపారు. ఈ చర్యతో ఖరీదైన చికిత్సలు మరింత మందికి అందుబాటులోకి వస్తాయి. క్యాన్సర్ రోగులకు ఉపశమనం కలిగించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మల వివరించారు. ఈ ఔషధాలపై ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ 0%కి తగ్గించినట్లు చెప్పారు. దీంతో పాటు అరుదైన వ్యాధుల చికిత్సలో ఉపయోగించే మందులు, ప్రత్యేక వైద్య ఆహారాల దిగుమతిపైనా పన్ను మినహాయిస్తున్నట్లు తెలిపారు. దీంతో క్యాన్సర్ చికిత్సకు అవసరమైన మందుల ధరలు తగ్గి, రోగులపై ఆర్థిక భారం తగ్గనుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588